

మాట్లాడుతున్న బీటీ నాయుడు

ఇప్పటికీ అంటరానితనమే..

- రెండో తరగతి పౌరులుగానే దళితులు
- నేడు అంబేద్కర్ జయంతి

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

స్వాతంత్ర్య భారతదేశంలో ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఇప్పటికీ అంటరానితనం కొనసాగుతోంది. చాలా ప్రాంతాల్లో దళితులను రెండో తరగతి పౌరులుగానే చూస్తున్నారు. డాక్టర్ బాబా సాహేబ్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా సమాన హక్కులు కల్పించినా ఆ హక్కులు అందడం లేదు. నేడు అంబేద్కర్ జయంతి సందర్భంగా జిల్లాలోని సామాజిక పరిస్థితులపై కథనం...

జిల్లాలో 17 శాతంగా 7 లక్షల 65 వేల జనాభా గలిగిన దళితులను నేటికీ రెండో తరగతి పౌరులుగానే చూస్తున్నారు. 100కి 75 శాతం మంది గ్రామ సీమల్లో వ్యవసాయ కూలీలుగానే జీవిస్తున్నారు. గ్రామాల్లో పని దొరకక వలసలు వెళ్తున్న వాళ్లలో నూటికి 90 శాతం మంది దళితులే. గత ఐదు సంవత్సరాల కాలాన్ని పరిశీలిస్తే గ్రామాల్లో పనులు లేక వలసలు వెళ్లడమే కాక పనులు దగ్గర చూపుతున్న అవమానాలను భరిస్తూ బతకలేక పట్టణ ప్రాంతాలకు వలస వెళుతున్నారు. ఇప్పటికీ ఉమ్మడి కర్నూలు జిల్లాలో అంటరానితనంతో పాటు కులవివక్ష విలయతాండవం చేస్తోంది. కెవిపిఎస్ పోరాట ఫలితంగా రాష్ట్రంలో ఏర్పడ్డ ఎస్సీ ఎస్టీ కమిషన్ మొదటి చైర్మన్ జస్టిస్ పున్నయ్య 1998లో రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి, ఉమ్మడి రాష్ట్రంలోనే అంటరానితనం జటిలంగా ఉండి దళితులపై అత్యధికంగా దాడులు, దౌర్జన్యాలు జరుగుతున్న జిల్లాల్లో కర్నూలు జిల్లా 3వ స్థానంలో ఉన్నట్లు పేర్కొన్నారు. వాటి నివారణ కోసం ప్రత్యేకంగా ఒక ఐఏఎస్ అధికారిని కేటాయించి నిర్మూలించాలని ప్రభుత్వానికి సిఫారసు చేశారు. నెలలో ఒకసారి ప్రతి గ్రామంలోనూ అంటరానితనంను నిర్మూలించేలా, మనుషుల మధ్య సమానత్వ భావన పెంచేలా, వివక్ష చూపిన వారి పట్ల చట్టం కఠినంగా వ్యవహరిస్తుందనేది తెలియజేసేలా గ్రామసభలను ఎమ్మార్వో, ఎస్సై, దేవదాయ శాఖ, సోషల్ వెల్ఫేర్ అధికారులు, ప్రజాసంఘాలతో కలిపి పౌర హక్కుల దినాలను జరపాలని జీవో ఇచ్చారు. ఐఎఎస్ అధికారిని కేటాయించేదాకా జిల్లా జాయింట్ కలెక్టర్ ఈ ప్రత్యేక బాధ్యతలను చూడాలని సిఫారసు చేశారు. సిఫారస్ చేసి 25 సంవత్సరాలు పూర్తయినా ప్రత్యేక ఐఏఎస్ అధికారిని కేటాయించడం కానీ, ప్రత్యేక బాధ్యతలు చూడడం గాని జరగడం లేదు. దానిని బట్టే వివక్ష పట్ల పాలకుల వైఖరి అర్థం అవుతోంది. జిల్లాలో దళిత గిరిజనులపై చూపుతున్న అంటరానితనం, జరుగుతున్న దాడులు, దౌర్జన్యాలు, భూ అక్రమణలపై కొంత చర్చ జరిగి పరిష్కారానికి ఉపయోగపడేలా గతంలో ఎస్సీ ఎస్టీ ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహించేవారు. జిల్లాలోని అధికారులు దాన్ని సైతం నిలిపేసి అభద్రతాభావంలో ఉన్న సామాజిక తరగతులపై జరుగుతున్న అఘాయిత్యాలు మాకు సంబంధం లేదన్నట్లు వ్యవహరిస్తున్నారు. పాత కరుడుగట్టిన భూస్వామ్య భావజాలం వేల్లూనుకొని ఉన్న కర్నూలు జిల్లాలో వివక్ష, అంటరానితనం రోజురోజుకు రూపం మార్చుకుని కొనసాగుతోంది. 73 రకాలుగా జిల్లాలో దళితులు కుల వివక్షను భరిస్తున్నారు. పెళ్లి సందర్భంగా వధూవరులను (మెరవన) ఊరేగింపుగా గ్రామంలోని ప్రధాన వీధుల గుండా తిప్పుతామంటే రాకూడదని దాడి. మేము మీతో పాటు పెట్టుకున్న వినాయకున్ని మీతో పాటే గ్రామ బావిలో నిమజ్జనం చేస్తామంటే, దళిత వినాయకున్ని నిమజ్జనం చేయరాదు అంటూ.. దేవున్ని సైతం దళితుడిని చేసేసి అడ్డుకుంటున్నారు. గ్రామ సమైక్యతకు నిదర్శనంగా పండగల సందర్భంగా గ్రామంలో నిర్వహించే (పందేలు) పోటీల్లో మేము పాల్గొంటామని అడిగినందుకే దాడి చేస్తున్నారు. కులమతాలకు అతీతంగా నిర్వహించే మొహరం పండగ సందర్భంగా గ్రామాల్లో విచిత్ర వేషాలు వేయడంతో పాటు అలాయి చుట్టూ సావుసోని (సా హసన్, హుస్సేన్ దూలో) అనే ఆట ఆడుతూ సంబరాలు జరుపుకుంటారు. ఆ సావుసోన్ ఆడాలంటే దళితులు డప్పు కొట్టాలి కాని అందరితోపాటు దళితులు మాత్రం ఆడేందుకు వీల్లేదు. దళిత వాడలు ఊరికి ఉత్తరాన విసరి వేయబడ్డట్టు, రోడ్లు, మురుగు కాలువలు లేక విద్యుత్ దీపాలు ఉన్నా వెలగక, మంచినీల్లు సరిగా రాక సమస్యలకు నిలయాలుగా ఉంటున్నాయి.

అందరూ ఐక్యమై ఉద్యమించాల్సిన అవసరం ఉంది

దళితుల, దళిత వాడల సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని 6 సంవత్సరాల సుదీర్ఘ పోరాటాన్ని నిర్వహించి 2013లో దేశమే మనవైపు తిరిగి చూసేలా ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని సాధించాం. చట్టం వచ్చి పది సంవత్సరాలు పూర్తయినా.. అమలు తీరు అంతంత మాత్రమే. నిధులు బదలాయించ కూడదనే నిబంధన ఉన్నా, నవ్విపోదురు గాక నాకేటి సిగ్గు అన్న చందంగా బదలాయిస్తూనే ఉన్నారు. ఉన్న ఎస్సీ కార్పొరేషన్‌ను మూడు ముక్కలు చేసి ఒక్క రూపాయ కూడా నిధులు కేటాయించకుండా, టేబుల్‌పై ఉంచుకునే మూడు కోతుల బొమ్మలా గత ప్రభుత్వం మార్చేసింది. ఈ ప్రభుత్వమైనా కార్పొరేషన్లకు నిధులను కేటాయించి రుణాలను మంజూరు చేస్తుందో లేదో వేచి చూడాల్సి ఉంది. గతం లో అమలు చేస్తూ వచ్చిన 23 సంక్షేమ పథకాలను తిరిగి అమలు చేయాలి. నూతన ప్రభుత్వమైన స్పందించి డప్పు కళాకారుల ఆత్మగౌరవాన్ని కాపాడేలా డప్పు కొట్టే ప్రతి ఒక్కరికి డప్పు గజ్జులు డ్రెస్సును ఉచితంగా ఇవ్వాలి. ఈ మూఢాచారాలు, సాంఘిక, ఆర్థిక అసమానతలు పోయి జిల్లా అభివద్ధి దిశలో పయనించాలనే దిశగా సామాజిక శక్తులు, అభ్యుదయవాదులు, మేధావులు, విద్యావంతులు అందరూ ఐక్యమై ఉద్యమించాల్సిన అవసరం ఉంది.

- ఎండి ఆనంద్ బాబు, కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు.

అందరివాడు బీటీ నాయుడు

- కష్టానికి గుర్తింపు - జిల్లా అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

తెలుగుదేశం పార్టీలో ప్రజలు, కార్యకర్తల కష్టసుఖాల్లో పాలుపంచుకునే అందరివాడు బీటీ నాయుడు అని పలువురు వక్తలు కొనియాడారు. రెండోసారి ఎమ్మెల్సీగా ఎన్నికైన బిటి.నాయుడుకు ఆదివారం కర్నూలు జిల్లా టిడిపి ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మానం చేశారు. కర్నూలు, నంద్యాల జిల్లాల టిడిపి అధ్యక్షులు పి.తిక్కారెడ్డి, మల్లెల రాజశేఖర్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమానికి మంత్రి టిజి భరత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మంత్రి టిజి. భరత్ మాట్లాడుతూ టిడిపిలో కష్టపడిన వారికి గుర్తింపు ఉంటుందని, నాయకులు, కార్యకర్తలు కలిసి పనిచేయాలని అన్నారు. సిఎం చంద్రబాబు 2047 విజన్‌తో ముందుకెళ్తున్నారని, సుదీర్ఘకాలం టిడిపి అధికారంలో ఉంటేనే రాష్ట్ర అభివృద్ధి చెందుతుందని చెప్పారు. క్రమశిక్షణ కలిగిన పార్టీటిడిపి అని స్పష్టం చేశారు. కర్నూలులో బిసి భవన్ నిర్మాణం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్సీ బిటి నాయుడు మాట్లాడుతూ విద్యుత్ సౌకర్యం లేని గ్రామం నుండి వచ్చిన తనకు రెండోసారి ఎమ్మెల్సీగా అవకాశం కల్పించిన సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. నిబద్ధతతో పనిచేస్తే పార్టీలో అవకాశాలు లభిస్తాయనడానికి తానే నిదర్శన మన్నారు. జిల్లాలో తాగు, సాగునీటి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. తన గెలుపు అనంతరం అందరూ కలిసి అభిమానం చూపడం టిడిపి గొప్పతనమన్నారు. ఎంపీ బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ బిటి నాయుడు పార్టీ పట్ల అంకిత భావం కలిగిన వ్యక్తి అని, ఆయన సూచనలు తన రాజకీయ ప్రస్థానంలో ఉపయోగ పడ్డాయని అన్నారు. మాజీ మంత్రి కెఇ ప్రభాకర్, ఎమ్మెల్యేలు కెయి శ్యాంబాబు, పార్థసారథి వాల్మీకి, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, ఇంచార్జ్‌లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉమ్మడి జిల్లాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

నేడు ప్రజా ఫిర్యాదుల స్వీకరణ రద్దు

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రతి సోమవారం జరగనున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి, సెలవు కారణంగా రద్దు చేసినట్లు నగరపాలక కమిషనర్ ఎస్. రవీంద్ర బాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వచ్చే సోమవారం నుండి యథావిధిగా కొనసాగుతుందని, నగర ప్రజలు గమనించాలని కమిషనర్ కోరారు.

ఉద్యమ కేంద్రంగా యుటిఎఫ్ కార్యాలయం

- భవనాన్ని ప్రారంభించిన రాష్ట్ర నాయకులు - నగరంలో ఉపాధ్యాయుల ప్రదర్శన

ప్రదర్శన నిర్వహిస్తున్న యుటిఎఫ్ నేతలు, ఉపాధ్యాయులు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కర్నూలు జిల్లాలో ఉపాధ్యాయ ఉద్యమానికి దిక్సూచిగా ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) జిల్లా కార్యాలయం ప్రారంభమైంది. కర్నూలు నగరంలోని సోమిశెట్టి నగర్‌లో ఆదివారం జరిగిన ఈ కార్యక్రమానికి వేలాది ఉపాధ్యాయులు తరలివచ్చారు.

ప్రదర్శన: అంతకుముందు సి క్యాంపు సెంటర్ నుండి యుటిఎఫ్ కార్యాలయం వరకు ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ నినాదాలతో ప్రదర్శన నిర్వహించారు.

కార్యాలయం ప్రారంభోత్సవం, సదస్సు: యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రవికుమార్, నవీన్ పాటి ఆధ్వర్యంలో జరిగిన ప్రారంభోత్సవంలో రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.వెంకటేశ్వర్లు జెండాను ఆవిష్కరించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్ ప్రసాద్ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం రాష్ట్ర సహాధ్యక్షుడు కె. సురేష్ కుమార్ అధ్యక్షతన 'విద్యా రంగ సవాళ్లు- కర్తవ్యాలు' అంశంపై ప్రాంతీయ విద్యా చైతన్య సదస్సు నిర్వహించారు.

యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎన్ఇపి ప్రశ్నించే తత్వాన్ని లేకుండా చేస్తోందని, విద్యా సంస్కరణలు పాలకవర్గ ప్రయోజనాల కోసమేనని విమర్శించారు. ఉపాధ్యాయులను ఇతర పనులకు వినియోగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జీవో 117 రద్దు హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల సంఖ్య తగ్గుతోందని, ప్రైవేటీకరణ పెంచే సంస్కరణలను అడ్డుకోవాలని కోరారు. సమాంతర మీడియం కొనసాగించాలని, ప్రతి పంచాయతీలో మోడల్ ప్రైమరీ పాఠశాలలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్ ప్రసాద్ పిఆర్‌సి, ఆర్థిక బకాయిలపై మాట్లాడారు. ఉద్యోగుల్లో కొద్దిమందికే ప్రయోజనాలు అందుతున్నాయని అన్నారు. 2022 రివర్స్ పిఆర్‌సి నష్టదాయక మన్నారు. వెంటనే 12వ పిఆర్‌సి కమిషన్ నియమించాలని, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా 29 శాతం ఫిట్‌మెంట్, ఐఆర్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆర్థిక ప్రయోజనాల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షుడు కె.సురేష్ కుమార్ మాట్లాడుతూ కర్నూలు జిల్లా ఉపాధ్యాయ ఉద్యమానికి ఈ కార్యాలయం మరింత బలాన్ని స్తుందని తెలిపారు. భవన నిర్మాణానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఇక్కడి నుంచే భవిష్యత్ పోరాటాలకు వ్యూహాలు రచిస్తామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు జయ చంద్రారెడ్డి, లక్ష్మిరాజ, ఇతర నాయకులు పాల్గొన్నారు. అనంతపురం, సత్యసాయి, నంద్యాల జిల్లాలనుంచి యుటిఎఫ్ నాయకులు , పూర్వ గౌరవాధ్యక్షులు నరసింహులు, ఆడిట్ కమిటీ సభ్యులు ఎంవి రమణయ్య, సుబ్బారెడ్డి, పూర్వ సహాధ్యక్షులు నాగమణి, పూర్వ కార్యదర్శి కోటేశ్వరప్ప, యుటిఎఫ్ నంద్యాల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ప్రసాద్ సుధాకర్, యుటిఎఫ్ కర్నూల్ జిల్లా సహాధ్యక్షులు హేమంత్ కుమార్, జీవిత, జిల్లా ఆర్థిక కార్యదర్శి యెహక్షువ, జిల్లా కార్యదర్శిలు తో పాటు ఆయా మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాష్ట్ర కౌన్సిలర్లు జిల్లా నాయకులు మండల నాయకులు పాల్గొన్నారు.

యుటిఎఫ్ జెండావిష్కరణ చేస్తున్న రాష్ట్ర నాయకులు

యుటిఎఫ్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎన్.వెంకటేశ్వర్లు

క్రీడా దుస్తులు పంపిణీ చేస్తున్న ఎన్.శమంతకమణి

మార్షల్ ఆర్ట్స్‌తో క్రమశిక్షణ

ప్రజాశక్తి - కర్నూలు జిల్లా పరిషత్

మార్షల్ ఆర్ట్స్ తో క్రమశిక్షణ అలవడుతుందని మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ ఎన్ శమంతకమణి అన్నారు. ఆదివారం నరసింహారెడ్డి నగరంలోని సుమన్ టీవీ కార్యాలయంలో తైక్వాండో క్రీడాకారులకు నగురూరు సుబ్రహ్మణ్యం చారిటబుల్ ట్రస్ట్ తరపున క్రీడాకారులకు దుస్తులు అందజేశారు. శమంతకమణి మాట్లాడుతూ క్రీడాకారులకు ఎల్లప్పుడూ సహకారం అందిస్తాం అన్నారు. కార్యక్రమంలో సీనియర్ శిక్షకులు మాస్టర్ టి వెంకటేశ్వర్లు, అజయ్, తేజ, నందిని, సాయితీర్థ, అశ్విని, వెంకటేష్, శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

గురుకుల ప్రవేశ పరీక్ష ప్రశాంతం

ప్రజాశక్తి-సి బెళగల్ : సి బెళగల్‌లోని గురుకుల పాఠశాలలో 2025-2026 లో ప్రవేశానికి గాను ఆదివారం ప్రభుత్వం అర్హత పరీక్షలు నిర్వహించింది. ఇందులో ఐదు లో ప్రవేశానికి 922 మంది హాజరు కావాల్సి ఉండగా 869 మంది విద్యార్థులు పరీక్షలో పాల్గొన్నారు. ఇంటర్ ప్రవేశానికి 825 మంది హాజరు కావాల్సి ఉండగా 696 మంది పరీక్షలో పాల్గొన్నారు. ఐదు ప్రవేశానికి 53 మంది ఇంటర్ ప్రవేశానికి 129 మంది గైర్హాజరు అయ్యారు. మొత్తానికి సి బెళగల్ గురుకులంలో ఐదు, ఇంటర్ రెండు పరీక్షలు ఉండగా విద్యార్థులు భారీగా హాజరై తమ వెంట వచ్చిన తల్లిదండ్రులతో కిక్కిరిపోయింది. ఎస్ఐ తిమ్మారెడ్డి సిబ్బందితో ప్రశాంతంగా జరిగేలా చర్యలు చేపట్టారు.

ఘనంగా మట్టల ఆదివారం

ప్రజాశక్తి - కోడుమూరు రూరల్ : ఏసుక్రీస్తు యెరూషలేము నగరంలో ప్రవేశించిన రోజు గుర్తుగా నిర్వహించే మట్టల ఆదివారం పాలకుర్తి గ్రామంలో క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఎబిఎం చర్చ్ పాస్టర్ రెవరెండ్ ఎ.భాస్కర్, సంఘ పెద్దలు, సండే స్కూల్ టీచర్లు ప్రత్యేకంగా ప్రార్థనలు చేసి దైవ సందేశం అందించారు. చిన్నారులు నూతన వస్త్రములు ధరించుకొని ఈత మట్టలు చేతపట్టుకొని చర్చి నుండి గ్రామమంతా ర్యాలీ తిరిగారు.కార్యక్రమంలో కే. రాజు, రాజారత్నం, అజయ్, సునీల్, పర్ల అబ్రహం, యేసు రత్నం, జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

కోడుమూరు మండలం ప్యాలకుర్తిలో మట్టల ఆదివారం ర్యాలీ చేపడుతున్న దృశ్యం

మసీదులో వక్ఫ్ చట్ట సవరణ నష్టాలను బోధించాలి

- మానవహారాలు, రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహణ
- ముస్లిం జెఎసి నాయకుల తీర్మానాలు

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

శుక్రవారం మసీదులలో ఖుద్బా కంటే ముందు భయాన్‌కి బదులుగా వక్ఫ్ చట్ట సవరణ ద్వారా మనకు జరిగే నష్టాలను వివరిస్తూ ఎందుకు ఇది మనకు సమంజసం కాదో తెలియజేసేటట్లుగా భయాన్ ప్రబోధించాలని ముస్లిం జెఎసి నాయకులు తీర్మానించారు. మౌర్య ఇన్ హెూటల్ ఎదురుగా ఉన్న రిసాల్ దార్ మసీదులో ఆదివారం ముస్లిం జేఏసీ నాయకులు సమావేశమయ్యారు. జుమ్మా నమాజ్ అనంతరం లోపల ఉండే మసీదుల ప్రాంతాల ప్రజలు, రోడ్డు మీద ఉండే వారు మసీదు దగ్గరికి చేరుకొని మానవహారాలు నిర్వహించాలని, వక్ఫ్ చట్ట సవరణ బిల్లును రద్దు చేయాలని కోరుతూ నినాదాలు చేయాలని తీర్మానించారు. వీధులలో అవసరమైనన్ని ఎక్కువ కార్నర్ మీటింగ్లను ఏర్పాటు చేసి ఈ చట్ట సవరణ బిల్లు ద్వారా మనకు జరుగుతున్న నష్టాలు ఏమిటి అనేది ప్రజలకు వివరించాలని నిర్ణయించారు. రాబోవు కాలంలో మనం చేసే ఉద్యమాలలో ప్రజలందరూ కూడా పాల్గొనాలని మద్దతు ఇవ్వాలని కోరాలని, వీధులలో హిందూ సోదరులను, సెక్యులర్ భావజాలం ఉన్న రాజకీయ పార్టీల నాయకులను ప్రజా సంఘాల నాయకులను పిలిచి రౌండ్ టేబుల్ సమావేశాలు జరపాలని తీర్మానించారు. జోహరాపురం, చిత్తారి వీధి, కుమ్మరి వీధి, క్షత్రిభాగ్, గని గల్లి, బండి మెట్ట, అలీషేర్ భాగ్, ఖల్లాలలో ఉండే మసీదుల ఇమాములను, మసీదు కమిటీలను, ఏరియాలో ఉండే ఇతర కులాల, మతాల పెద్దలను, రాజకీయ పార్టీ, నాయకులను కలుపుకొని, జేఏసీ ఏర్పాటు చేసుకోవాలని, 20 నుంచి నుండి 29 వరకు రిలే నిరాహార దీక్షలు చేసి చివరి రోజు ధర్నా చౌక్ నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీ చేపట్టాలని నిర్ణయించారు. 30వ తేదీ రాత్రి 9 గంటలకు కరెంటు ఆర్పి వేసి అర్ధగంట పాటు నిరసన తెలపాలని నిర్ణయించారు. సమావేశంలో ముస్లిం పర్సనల్ లా బోర్డ్ జేఏసీ కన్వీనర్ జాకీర్ మౌలానా, రాష్ట్రీ ఫోమా నాయకులు ఎం.ఎ. హమీద్, అజీస్ ఖాన్, సిపిఎం నగర కార్యదర్శి ఎం రాజశేఖర్, జమాతే ఇస్లాం ఏ హింద్ నాయకులు మునిర్ అహమద్, అబ్దుల్ రహమాన్, ఆవాజ్ నగర, అధ్యక్ష కార్యదర్శులు పి.ఇక్బాల్ హుస్సేన్, ఎస్ఎండి షరీఫ్ ఇతర నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జెఎసి నాయకులు

12 మందికి కందుకూరి పురస్కారాలు

ప్రజాశక్తి- కర్నూలు కల్చరల్

తెలుగు నాటక రంగ దినోత్సవం ఏప్రిల్ 14న కవి సంఘసంస్కర్త, మొదటి తెలుగు నాటక రచయిత కందుకూరి వీరేశలింగం పంతులు గారి జయంతి సందర్భంగా టీజీవి కళాక్షేత్రంలో 12 మంది నాటక రంగ కళాకారులకు కందుకూరి పురస్కారాలు ఇస్తున్నట్లు టీజీవి కళాక్షేత్రం అధ్యక్షులు పత్తి ఓబులయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 12 మందిలో పీజీ వెంకటేశ్వర్లు, జెఎం రాజశేఖర్ రాజు, లక్ష్మన్న, కేశవులు, ఎస్ ధనుంజయ, పి రామలింగం, ఎన్ రామకృష్ణారెడ్డి, జయ మహేశ్వరయ్య, బందే గౌడ, బలరాం నాయుడు, చల్ల నరసింహనాయుడు, కేబి నాగప్ప ఉన్నట్లు తెలిపారు. ఉమ్మడి కర్నూలు జిల్లా నుంచి వీరిని ఎంపిక చేశామన్నారు. అనంతరం నవీన్, కుమార్ నాయుడు బృందం హరిశ్చంద్ర నాటకం, కెవి రమణ బృందం శ్రీకృష్ణ రాయబారంలోని సన్నివేశ ప్రదర్శనలు ఉంటాయన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కర్నూల్ రేంజి డిఐజి కోయ ప్రవీణ్, మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ హాజరవుతారని ఆయన పేర్కొన్నారు.

గ్రంథాలయ పన్ను అభివృద్ధికి ఉపయోగించాలి

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

సెస్ రూపంలో ప్రజల నుంచి వసూలు చేస్తున్న నిధులను గ్రంథాలయాల అభివృద్ధికి వినియోగించాలని ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ పునర్వికాస ఉద్యమ వేదిక కన్వీనర్ వల్లూరు శివప్రసాద్ అన్నారు. ఆదివారం స్థానిక ఎస్టియు భవన్లో ,అరసం జిల్లా అధ్యక్షుడు కలం ప్రహ్లాద అధ్యక్షతన జరిగిన గ్రంథాలయ పునర్వికాస ఉద్యమ వేదిక సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ స్వాతంత్రోద్యమ కాలంలో ప్రజలలో స్వాతంత్ర కాంక్షను రగిలించడానికి, సామాజిక స్పృహను పెంచడానికి, మానవీయ విలువలను పెంపొందించడానికి, అశాస్త్రీయ భావాలను తొలగించడానికి, ప్రజలకు అవగాహన కలిగించడంలో గ్రంథాలయ ఉద్యమాలు కీలక పాత్ర పోషించాయని అన్నారు. నేడు గ్రంథాలయాలు ఆదరణకు నోచుకోక నిర్వీర్యమైన స్థితిలో ఉన్నాయని అన్నారు. గ్రామ గ్రామాన గ్రంథాలయాలను పునరుద్ధరించాలని, ఖాళీగా ఉన్న గ్రంథాలయ ఉద్యోగుల పోస్టులను భర్తీ చేయాలని అన్నారు. ఏప్రిల్ 27వ తేదీన విజయవాడలో రాష్ట్రస్థాయి సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సదస్సుకు భాషా సాహితీ అభిమానులు అందరూ రావాలని పిలుపునిచ్చారు. విశిష్ట అతిథులుగా పాల్గొన్న చంద్రశేఖర కల్కూరా, జేఎస్ఆర్‌కే శర్మ మాట్లాడుతూ గ్రంథాలయాల పునరుద్ధరణకు అన్ని భాషాసాహితీ సామాజిక సంస్థలు ఒకే తాటిపై నిలబడి పోరాడాలన్నారు. ఊరూరా విజ్ఞానాన్ని పంచుతూ కళకళలాడిన గ్రంథాలయాలు నేడు కనుమరుగైపోవడం చాలా విచారకరమన్నారు. గ్రంథాలయాల అభివద్ధికి చేయబోయే పోరాటంలో తమ వంతు సహకారం అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఎం హరికిషన్, మారుతి పౌరోహితం, ఎస్‌డివి అజీజ్, డీవీస్పీ మహబూబాషా, ఇనయతుల్లా, కొత్తపల్లి సత్య నారాయణ, ప్రమోద్ చక్రవర్తి, ఆదవాని హనుమంతప్ప, బాలశౌరి, చక్రపాణి యాదవ్, రాణి లీలావతి, చంద్రమౌళిని తదితరులు పాల్గొన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వ ఉగాది పురస్కారాలు అందుకున్న డాక్టర్ ఎం హరి కిషన్, ఎస్.డి. వి. అజీజ్, జిల్లా ఉగాది పురస్కారం అందుకున్న దాసరి వెంకటరమణను అభ్యుదయ రచయితల సంఘం జిల్లా శాఖ ఘనంగా సన్మానించి పుస్తకాలను బహూకరించింది.

గోశాలపై అసత్య ప్రచారాలొద్దు

- మంత్రి టిజి.భరత్

ప్రజాశక్తి- కర్నూలు క్రైమ్ : కోట్లాది మంది ప్రజల మనోభావాలు దెబ్బతీసేలా టిటిడిగోశాలపై వైసిపి నేత భూమన కరుణాకర్ రెడ్డి మాట్లాడటం తగదని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టిజి భరత్ అన్నారు. ఆవుల మరణాలపై భూమన వ్యాఖ్యలను ఖండిస్తూ మంత్రి టిజి భరత్ పత్రికా ప్రకటన విడుదల చేశారు. తితిదే పవిత్రతను కాపాడేందుకు ఎన్‌డిఎ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందన్నారు. భూమన కరుణాకర్ రెడ్డి అవాస్తవాలను ప్రచారం చేయడం మంచిది కాదన్నారు. గోశాలలోని ఆవులు వృద్ధాప్యం, డెలివరీ సమయంలో, వ్యాధులతో నెలకు సగటున 10 ఆవుల వరకు మృత్యువాత పడుతుంటాయన్నారు. ఇది గత ఐదేళ్ల గణాంకాలు చూస్తే స్పష్టంగా తెలుస్తుందన్నారు. టిటిడి గోశాలలో 260 మందికి పైగా ఉద్యోగులు పనిచేస్తూ గోవుల సంరక్షణను సక్రమంగా చూసుకుంటున్నారని పేర్కొన్నారు. కోటిమంది దేవతలతో సమానంగా భావించే గోమాతలపై కూడా అసత్య ప్రచారం చేస్తూ టిటిడి ప్రతిష్ఠకు భంగం కలిగించేందుకు కుట్రలు చేయొద్దని వైసిపి నేతలకు మంత్రి హితవు పలికారు.

పోలీసు, న్యాయ, వైద్య విభాగాలకు వారధి ఫోరెన్సిక్ మెడిసిన్

- ముగిసిన ఫోర్ మేడ్కాన్ 2025 సదస్సు

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్ : పోలీస్, వైద్య, న్యాయ విభాగాలకు ఫోరెన్సిక్ మెడిసిన్ , టాక్సికాలజీ విభాగం వారధి వంటిదని ఎన్‌టిఆర్ హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ డిఎస్ఎల్‌వి నరసింహులు అన్నారు. కర్నూలు మెడికల్ కాలేజీలో రెండు రోజుల పాటు జరిగిన 6వ రాష్ట్రస్థాయి వార్షిక ఫోర్ మేడ్కాన్ 2025 సదస్సు శనివారం ముగిసింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ నరసింహులు, ఫోరెన్సిక్ విభాగంలో మెడికో లీగల్ డాక్యుమెంటేషన్ చాలా ముఖ్యమని, క్లినికల్ ఫోరెన్సిక్ మెడిసిన్‌ను ఒపి విభాగంలో చేర్చడానికి ప్రభుత్వానికి నివేదించామని తెలిపారు. ఆధునిక టెక్నాలజీతో ఖచ్చితమైన ఫలితాలు అందించగలమని, ఎంఎల్‌సి కేసుల్లో ఫోరెన్సిక్ రిపోర్టింగ్ కీలకమని ఆయన పేర్కొన్నారు. జిల్లా ఎస్‌పి విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ క్లిష్టమైన మెడికో లీగల్ కేసుల్లో ఫోరెన్సిక్ విభాగం సేవలు మరువలేనివన్నారు. వారి రిపోర్టుల ద్వారానే నేర పరిశోధనలో నిజాలు వెలుగులోకి వస్తున్నాయని అన్నారు. నేర పరిశోధనలో నిజమైన హీరోలు ఫోరెన్సిక్ వైద్యులేనని ఆయన కొనియాడారు. మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ కే చిట్టి నరసమ్మ, ఫోరెన్సిక్ విభాగం ఎంతో అభివృద్ధి చెందిందని, సాంకేతికత సహకారం అందిస్తోందని తెలిపారు. సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ కె.వెంకటేశ్వర్లు, ఫోరెన్సిక్ సబ్జెక్ట్ తనకు ఎంతో ఇష్టమని అన్నారు. క్యాన్సర్ హాస్పిటల్ డాక్టర్ ప్రకాష్, రిటైర్డ్ ఫోరెన్సిక్ ప్రొఫెసర్ డాక్టర్ వీరనాగిరెడ్డి, ప్రొఫెసర్ డాక్టర్ బ్రహ్మాజీ మాస్టర్, డాక్టర్ సుబ్బారావు, డాక్టర్ కెసి రంగయ్య, రాష్ట్రంలోని వివిధ మెడికల్ కళాశాలల ఫోరెన్సిక్ ప్రొఫెసర్లు, వైద్యులు, పీజీ, యూజీ విద్యార్థులు పాల్గొన్నారు. ఫోరెన్సిక్ విభాగపు అధిపతి డాక్టర్ సాయి సుధీర్ అధ్యక్షత వహించారు.

ఫోర్ మేడ్కాన్-2025 రాష్ట్రస్థాయి సదస్సులో పాల్గొన్న ముఖ్య అతిథులు

అశ్రునయనాల మధ్య మాణిక్యప్ప అంత్యక్రియలు

ప్రజాశక్తి - ఆస్పరి

ఆస్పరి మండలం జోహారపురం గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకులు మాణిక్యప్ప అంత్యక్రియలు ఆదివారం అశ్రు నయనాల మధ్య సాగాయి. మాణిక్యప్ప మృతదేహానికి సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయి, సిఐటియు జిల్లా అధ్యక్షులు రాధాకృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కెవి.నారాయణ, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేష్, సిపిఎం జిల్లా నాయకులు రామాంజనేయులు, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు నారాయణ స్వామి, ఆలూరు సిపిఎం మండల కార్యదర్శి హనుమంతు, రైతు సంఘం మండల కార్యదర్శి రంగస్వామి, మండల అధ్యక్షులు మధు రెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి బాలకృష్ణ, సిఐటియు మండల అధ్యక్షులు రామాంజనేయులు, రజక సంఘం మండల కార్యదర్శి ఈరన్న, సిపిఎం సీనియర్ నాయకులు చిన్న సుంకన్న, నాగయ్య, చిన్నహోతూరు మాజీ సర్పంచి రామాంజనేయులు, గొర్రెల సంఘం నాయకులు గోవిందు, మల్లేష్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటని అన్నారు. 1980 నుంచి వివిధ ప్రజ సంఘాలలో పని చేసి పార్టీ బలోపేతానికి కృషి చేశారన్నారు. వృద్యాపంలో కూడా పార్టీ పిలుపును అందుకొని ఆందోళన కార్యక్రమంలో పాల్గొనేవరన్నారు. ఎన్నో ఒడుదుడుగులు ఎదురైనప్పటికి నిబద్దతత కార్యకర్తగా పని చేశారు. మాణిక్యప్ప కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



మానిక్యప్ప భౌతిక కాయంపై పూల మాల వేసి నివాళ్లు అర్పిస్తున్న గౌస్ దేశాయ్

ప్రజా ఉద్యమానికి తీరని లోటు

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే.ప్రభాకర్ రెడ్డి

సిపిఎం సీనియర్ నాయకులు మాణిక్యప్ప మృతి ప్రజా ఉద్యమానికి తీరని లోటు అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె.ప్రభాకర్ రెడ్డి అన్నారు. మాణిక్యప్ప 1980వ దశకం నుండి యువజన సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘాల ద్వారా ఆస్పరి మండలంలో ప్రజాసమస్యల పరిష్కారం కొరకు కృషి చేశారన్నారు. ఎన్ని ఒడుదుడుకులు వచ్చినా సిపిఎం పార్టీ కార్యకర్తగా, మండల నాయకుడిగా నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి అంకితభావంతో పని చేశాడన్నారు. మాణిక్యప్ప మృతి ప్రజా ఉద్యమాలకు ముఖ్యంగా సిపిఎం పార్టీకి తీరని లోటు అని పేర్కొన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియ జేశారు.

వేడెక్కిన ఆదోని రాజకీయం

- మంచు కొస్తున్న బలపరీక్ష - కౌన్సిలర్లకు విప్ జారీ

ప్రజాశక్తి-ఆదోని

ఆదోని మున్సిపాలిటీలో చైర్మన్ కుర్చీ చుట్టే రాజకీయం తిరుగుతోంది. రోజురోజుకు రాజకీయం హీటెక్కింది. ఛైర్‌పర్సన్ శాంతాపై వైసీపీ కౌన్సిలర్లు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం ముహూర్తం ముంచుకొస్తుంది. గత నెల 18వ తేదీన వైసిపి కౌన్సిలర్లు కలెక్టర్ రంజిత్ బాషాకు అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు అవకాశం ఇవ్వాలని వినతి పత్రం ఇచ్చారు. అందుకు సంబంధించిన ప్రక్రియ మొదలైంది. గత వారం క్రితం అవిశ్వాస తీర్మానం బలపరీక్షకు హాజరుకావాలని కౌన్సిలర్లకు నోటీసులు కూడా మున్సిపల్ అధికారులు జారీ చేశారు. ఈనెల 16న అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెడుతూ బలపరీక్ష కూడా ఉంటుందని అధికారులు చెబుతున్నారు ఎలాగైనా చైర్మన్ సీటు కాపాడుకోవాలని ప్రస్తుత చైర్మన్ శాంత భర్త నాగేంద్ర పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది. ఎమ్మెల్యే పార్థసారథి పరోక్షంగా వారికి సహకరిస్తున్నట్లు కూడా సమాచారముంది. వైసిపి నుండి గెలిచి ఎమ్మెల్యే పార్థసారథి చెంతకు ఐదు మంది కౌన్సిలర్లు చేరిన విషయం తెలిసిందే. చైర్మన్ పదవిని ఎలాగైనా నిలబెట్టుకోవాలని వైసిపి పార్టీ కౌన్సిలర్లు గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. ఎవరు చేజారి పోకుండా ముందు జాగ్రత్త పడుతున్నారు. ఆదోని మున్సిపాలిటీలో 42 కౌన్సిలర్లు ఉన్నారు. రామలక్ష్మమ్మ ఇటీవల మరణించగా 41 మంది ప్రస్తుత ఉన్నారు. అందులో టిడిపి ఒకరు, బిజెపి 5 మంది, కౌన్సిలర్లు ఉండగా వైసిపికి చైర్మన్ శాంత మినహా 34 మంది బలం ఉన్నారు. ఎమ్మెల్యే పార్థసారథి, ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్‌కు కూడా మున్సిపాలిటీలో ఓటు ఉంటుందని అధికారులు చెబుతున్నారు అవిశ్వాస తీర్మానం నెగ్గాలంటే 28 మంది మ్యాజిక్ ఫిగర్ ఉండాలని అధికారులు చెబుతున్నారు, మ్యాజిక్ ఫిగర్ కన్నా వైసిపికి 6 మంది కౌన్సిలర్లు బలము ఉంది, ఎవరు చేజారి పోకుండా మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహులు కౌన్సిలర్లు సందీప్ రెడ్డి, ఫయాజ్ అహ్మద్, బాలాజీ, రాజేశ్వర్ రెడ్డి ఎప్పుడుకప్పుడు అప్రమత్తమౌతూ ఎత్తులకు పైఎత్తులేస్తున్నారు. వైసీపీని వీడి బిజెపిలో చేరిన కౌన్సిలర్లకు సైతం ఆదివారం విప్ జారీ నోటీసులు ఇచ్చినట్లు ఆ పార్టీ నాయకులు చెబుతున్నారు. అందుబాటులో లేని బిజెపిలో చేరిన వారి ఇళ్లకు నోటీసులు అంటించారు. నియమ నిబంధనల ప్రకారం బిజెపిలో చేరిన కౌన్సిలర్లు కూడా వైసిపికి వ్యతిరేకంగా ఓటు వేస్తే పదవి కోల్పోయే అవకాశం ఉందని చెబుతున్నారు. బలపరీక్ష ఎలాగైనా నెగ్గి ప్రస్తుత చైర్మన్ శాంతాను పదవి నుండి దింపాలని వైసీపీ కౌన్సిలర్లు కంకణం కట్టుకున్నారు. బలపరీక్షకు కొందరు గైరాజరయ్యే అవకాశం ఉందని తెలుసుకున్న వైసీపీ శ్రేణులు వారిని బుజ్జగిస్తూ బలపరీక్షకు హాజరయ్యాల జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఎమ్మెల్యే పార్థసారథి శనివారం రెచ్చగొట్టే ధోరణిలో వైసిపి కౌన్సిలర్ల పట్ల మాట్లాడిన అందుకు కౌంటర్ ఇవ్వకుండా మౌనం ప్రదర్శిస్తున్నారు. మాట జారితే కౌన్సిలర్లపై ఎమ్మెల్యే అనుచరులు కేసులు పెట్టే అవకాశం ఉందని అలాంటి వ్యవహారాలకు తావివ్వకుండా జాగ్రత్తలు పడుతున్నట్లు తెలిసింది. బలపరీక్ష నెగ్గిన తర్వాత తమ కార్యచరణను ప్రకటిస్తామని వైసిపి కౌన్సిలర్లు తెలిపారు.



ఇంటర్ ఫలితాల్లో వైష్ణవి జూనియర్ కళాశాల విజయ దుందుభి

- పట్టణ టాపర్లుగా నిలిచిన వైష్ణవి కళాశాల విద్యార్థులు

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

పట్టణంలోని కొండవీటి ప్రాంతంలోని వైష్ణవి జూనియర్ కళాశాల ఇంటర్ ఫలితాల్లో విజయ దుందుభి మోగించింది. ఆదివారం ఇంటర్ ఫలితాల పట్టణ టాపర్లుగా, కళాశాల టాపర్లుగా, అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులను కళాశాల యాజమాన్యం అభినందించింది. ఈ ఫలితాల్లో ఇంటర్ మొదటి సంవత్సరంలో ఎంపీసీ గ్రూప్లో 450 మార్కులు పైగా 17 మంది విద్యార్థులకు వచ్చాయని, 400 పైగా 35 మందికి వచ్చాయని, అలాగే బైపిసి గ్రూపు నందు 420 పైగా మార్కులు 14 మందికి వచ్చాయని 400 పైగా 17 మందికి వచ్చాయని, సీనియర్ ఎంపీసీ నందు 900 పైగా మార్కులు 16 మందికి, సీనియర్ బైపిసి నందు 900 పైగా మార్కులు 9 మందికి లభించాయని వైష్ణవి కళాశాల అకాడమీ చైర్మన్ జి విష్ణు ప్రభు తెలిపారు . అలాగే సీనియర్ బైపిసి నందు కే సౌభాగ్యం 987 పట్టణ టాపర్గా, బి హేమలత 976, కె ఆర్ భావన 972 మార్కులు, సీనియర్ ఎంపీసీ నందు బి జ్ఞానప్రసన్న 985 పట్టణ టాపర్గా, టీ గ్రీష్మ 973, డి.సాహెరా 972, సి విగ్నేష్ 971 మార్కులు సాధించారు. అలాగే జూనియర్ ఎంపీసీ నందు ఎం సాయి కార్తిక 463, ఎస్ఎం మమత 463 మార్కులతో పట్టిన టాపర్గా, ఎం సాయి యువరాజ్ 462, బి ఉదయ్ కుమార్ 461 మార్కులు, జూనియర్ బైపిసి నందు ఎస్ ప్రశాంతి 432 మార్కులతో పట్టణ టాపర్గా, ఎస్ ఈశ్వరి 431 మార్కులు, డి పూజ శ్రీ 430, ఎన్ అనుపమ 428 మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారు. అలాగే రెండో సంవత్సరం ఎం ఎల్ టి లో అవేజ్ 904, సూర్య ప్రకాష్ 898, మొదటి సంవత్సరంలో ఎంఎల్‌టి గ్రూపులో కే పుష్పావతి 480, పి సమీరా 474 మార్కులు సాధించారు. ఎం పి హెచ్ డబ్ల్యు రెండవ సంవత్సరం నందు బి వందన 946 మార్కులు బి పావని 897 మార్కులు, మొదటి సంవత్సరం ఎం పి హెచ్ డబ్ల్యు గ్రూప్ నందు టీ ప్రీతి 482, ఏం బుజ్జి 465 మార్కులు సాధించారు. వైష్ణవి కళాశాలల చైర్మన్ జీడి లింగప్ప , వైష్ణవి కళాశాలల కరస్పాండెంట్ జి సత్య సిరి, వైష్ణవి అకాడమీ చైర్మన్ జి విష్ణు ప్రభు విద్యార్థిని విద్యార్థులను అభినందించారు. ఫలితాలు సాధించడానికి కృషి చేసిన అధ్యాపక బృందానికి, విద్యార్థిని విద్యార్థులకు, సహకరించిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

పట్టణ టాపర్లుగా నిలిచిన వైష్ణవి కళాశాల విద్యార్థులతో అధ్యాపకులు, సిబ్బంది

మరిన్ని విజయాలకు ప్రణాళిక సిద్ధం చేస్తాం

- కళాశాల అకాడమీ చైర్మన్ విష్ణు ప్రభు

ఈ ఫలితాలతో మరిన్ని విజయాలకు ప్రణాళిక సిద్ధం చేస్తామని వైష్ణవి కళాశాలల అకాడమీ చైర్మన్ జి విష్ణు ప్రభు పేర్కొన్నారు. తమ కళాశాల ఫలితాలు సంతృప్తినిచ్చాయని, ఈ ఫలితాలను స్ఫూర్తిగా తీసుకొని ఇంకా ఎక్కువ ఫలితాలు సాధించడానికి ప్రణాళికలు సిద్ధం చేసుకుని ముందుకు పోతామన్నారు. కార్పొరేట్ కళాశాలకు దీటుగా తమ కళాశాల విద్యార్థులను తీర్చిదిద్దడమే తమ ధ్యేయమని, నీట్ జేఈఈ లో తమ కళాశాలలో విద్యార్థులకు సీట్లు రాగలవని ఆయన తెలిపారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి

- సర్పంచి సుశీలమ్మ

ప్రజాశక్తి - చిప్పగిరి

గ్రామంలో ప్రజలకు తాగునీటి సమస్య రాకుండా కృషి చేస్తామని, ఎప్పటికప్పుడు నీటి సమస్య పరిష్కరించేలా చూసుకుంటున్నామని బంటన హాల్ సర్పంచి సుశీలమ్మ పేర్కొన్నారు. ఆదివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. గ్రామంలోని దాసప్ప వీధిలో ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారని మా దృష్టికి వచ్చిన నేపథ్యంలో వెంటనే స్పందించి పంచాయతీ నిధులతో కొత్త పైపులైను వేయడానికి పనులను మొదలుపెట్టామన్నారు. కోనేటి వారి ఇంటి నుంచి జమ్మిచెట్టు వరకు నూతన పైపులైను ఏర్పాటు చేస్తున్నామన్నారు. రెండు మూడు రోజుల్లో నూతన పైపులైను పూర్తవుతుందని, వెంటనే తాగునీరు సరఫరా చేస్తామన్నారు. గ్రామంలో ఏ సమస్య వచ్చినా వెంటనే పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నామని ఆమె తెలిపారు. పంచాయతీ కార్యదర్శి ప్రమీల ఆధ్వర్యంలో మౌలిక సదుపాయాలను పరిష్కరిస్తున్నామన్నారు. నూతన పైపులైను ఏర్పాటు చేస్తున్నందుకు గ్రామస్తులు సర్పంచికి కృతజ్ఞతలు తెలిపారు. పనులను పరిశీలించిన వారిలో సర్పంచి తనయుడు సురేష్ ఉన్నారు.

సర్పంచి సుశీలమ్మ

పైపులైన్‌కు కాలువ తవ్వుతున్న పొక్లెయినర్

గుంతలను పూడ్చండి

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

మండలం పరిధిలో బైచిగేరి క్రాస్ నుండి కపటి మీదుగా పెద్ద కడుబురు వరకు గుంతలమయమైన ఆర్అండ్‌బి రోడ్డును వెంటనే బాగు చేయాలని కోరుతూ కపటి గ్రామం దగ్గర సిపిఎం ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి లింగన్న మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా ఆర్అండ్‌బి రోడ్డు గుంతల పడి వాహనదారులు, ప్రయాణికులకు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని,రోడ్డును బాగు చేయడంలో గత ప్రభుత్వంగానే ఇప్పుడున్న కూటమి ప్రభుత్వం గానీ పట్టించుకోవడంలేదని విమర్శించారు.బైచిగిరి క్రాస్ నుండి కపటి గ్రామం వరకు పెద్ద పెద్ద గుంతలు పడి చాలామంది ప్రమాదాలకు గురైనటువంటి పరిస్థితులు ఉన్నప్పటికీ ప్రభుత్వాలు మాత్రం పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం సంక్రాంతిలోగా అన్ని రోడ్లను బాగు చేస్తామని చెప్పినప్పటికీ ఉగాది దాటిపోయిన రోడ్ల గుంతలు పూడ్చలేదని విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకొని తక్షణమే రోడ్డును బాగు చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ప్రజలను సమీకరించి రోడ్డు దిగ్బంధనం కార్యక్రమం చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. వెంటనే అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. గతంలో రోడ్లు బాగలేవని చెప్పే కూటమి నాయకులకు ప్రస్తుతం ఉన్న రోడ్లు కనబడుట లేదా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి , రోడ్లు భవనాల శాఖమంత్రి ఇచ్చిన హామీల ప్రకారం వెంటనే రోడ్ల మరమ్మతులు వెంటనే చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెసలబండ,కపటి గ్రామాల ప్రజలు, వాహనదారులు పాల్గొన్నారు.

బిందేశ్వర్ ప్రసాద్ సేవలు చిరస్మరణీయం

ప్రజాశక్తి - ఆదోని

బాబు బిందేశ్వర్ ప్రసాద్ మండల్ సేవలు చిరస్మరణీయమని బిసి ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరి నాయుడు పేర్కొన్నారు ఆదివారం వారి కార్యాలయంలో బిందేశ్వర్ 43వ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. దస్తగిరి నాయుడు మాట్లాడుతూ.. అతను పూర్వపు ముర్హో ఎస్టేట్ వంశస్థుడని, మండల కమిషన్‌కు అధ్యక్షత వహించిన భారతీయ రాజకీయ నాయకుడని గుర్తు చేశారు. మండల్ ఉత్తర బీహార్‌లోని మాదేపుర ధనిక యాదవ భూస్వామి కుటుంబం నుండి వచ్చారన్నారు. ఆయన 1968లో బీహార్‌కి 7వ ముఖ్యమంత్రిగా పని చేశారన్నారు. 30 రోజుల తర్వాత రాజీనామా చేశారన్నారని, ఆయన మండల కమిషన్‌గా ప్రసిద్ధి చెందారన్నారు. 1978 డిసెంబర్‌లో మొరార్జీ దేశాయ్ ఐదుగురు సభ్యులు గల పౌర హక్కుల కమిషన్ వేశాడని దీనికి మండల్ చైర్మన్‌గా వ్యవహరించారని కొనియాడారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో ఇతర వెనుకబడిన తరగతుల (ఓబీసీ)అభ్యర్థులకు రిజర్వు సీట్లను ఒక నిష్పత్తి ప్రకారం కేటాయించాలని సిఫారసు చేశాడన్నారు. కమిషన్ నివేదిక ప్రధానమంత్రి ఇందిరాగాంధీ పరిశీలనలోకి వచ్చింది కానీ అమలు కాలేదన్నారు. దశాబ్దం తర్వాత ప్రధాన మంత్రి విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ ఈ సిఫార్సులను ఆమోదించారని తెలిపారు. కార్యక్రమంలో డివిజన్ వైస్ ప్రెసిడెంట్ ధనాపురం శేషన్న, కత్తి హనుమంతరావు, తాలూకా గౌరవ సలహాలు ఎం. వీరభద్ర, నల్లారెడ్డి, జాయింట్ సెక్రెటరీ మరాటి వెంకటేశ్వర్లు, బెస్త ప్రకాష్, దీపక్ కుమార్, కత్తి ప్రసాద్, తాయప్ప, సలకలకొండ ఆనంద్, శివ నాగేంద్ర పాల్గొన్నారు.

బిందేశ్వర్ చిత్ర పటానికి పులా మాలతో నివాళి అర్పించిన నాయకులు

ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులతో ప్రిన్సిపల్ వాసు

ఉత్తమ ఫలితాలు సాధించి శ్రీగాయత్రి కాలేజ్

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఇంటర్ ఫలితాల్లో శ్రీగాయత్రి జూయర్ కళాశాల ఉత్తమ ఫలితాలు సాధించిందని ప్రిన్సిపల్ వాసు తెలిపారు. సీనియర్ఎంపిసిలో ఎ.విద్య986, పి.వైష్ణవి-981, సీనియర్ బైపిసి డి.ప్రీతి-983, వి.ఎ.గాయత్రి-981, జూనియర్ ఎంపిసి ఆర్.గురుశ్రావని-464, ఆర్.వెంకటనిహారిక-461, సి.రాజేశ్వరి-460, జూనియర్ బైపిసి ఎం.కీర్తి-432, జె.పూజిత-423, సానగోశర్-422 మార్కులు సాధించారు.

స్టేట్ బ్యాంక్ అంటే ఖాతా దారులకు నమ్మకం, భద్రత

ప్రజాశక్తి మంత్రాలయం.

స్టేట్ బ్యాంక్ అంటే ఒక నమ్మకం, భద్రత అని ఖాతాదారులకు భరోసా ఇస్తుందని ప్రజల్లో అభిప్రాయం ఉంటుందని శ్రీ మఠం పీఠాధిపతులు శ్రీ సుభుదేంద్రతీర్థులు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక శ్రీ రాఘవేంద్రస్వామి ముఖ ద్వారానికి ఎదురుగా ఆధ్యాత్మిక శోభ సంతరించుకున్న కారిడారులో నూతనంగా ఆధునీకరించిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖను మంగళ వాయిద్యాల నడుమ పండితుల వేద మంత్రాల మధ్య ప్రారంభించారు. అనంతరం పీఠాధిపతులకు ఎస్‌బిఐ చైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి శాలువలతో పూలమాలలు వేసి సన్మానించి జ్ఞాపకను అందజేశారు. తదుపరి పీఠాధిపతులు కూడా చైర్మన్ కు ఆయన సతీమణికి ఇతర సిబ్బందికి శేష వస్త్రం ఫల మంత్రాక్షతలు అందజేసి ఆశీర్వదించారు. ఆయన మాట్లాడుతూ నేను చిన్నతనం ఉన్నప్పుడు మా తాతగారు శ్రీ మఠం పూర్వపు పీఠాధిపతులు నవ మంత్రాలయ నిర్మాతగా పేరు గాంచిన శ్రీ సుజయీంద్ర తీర్థుల కాలంలో స్టేట్ బ్యాంక్‌ను ఏర్పాటు చేశారన్నారు. సుమారు యాభై ఏళ్లుగా ఇక్కడ సేవలు అందిస్తుందని తెలిపారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి మన రాయలసీమ వారు కావడం చాలా ఆనందంగా ఉందని అందులోనూ ఆధ్యాత్మికత కలిగిన రాఘవేంద్రస్వామి వారి భక్తులని చెప్పారు. ఇప్పటికే శ్రీ మఠం నుండి రూ.కోట్ల డిపాజిట్లు చేశామని మళ్లీ నంజనగూడు శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం నుండి రూ.కోట్లాది డిపాజిట్ చేస్తామని తెలిపారు. ప్రస్తుత బ్యాంకు మేనేజర్ రాజశేఖర్ ఎప్పుడూ చిరునవ్వుతో ఖాతాదారులను ఆప్యాయతలతో మాట్లాడుతూ ఖాతాదారుల పనులు చేస్తూ మంచి గుర్తింపు తెచ్చుకున్నారని కొనియాడారు. రీజినల్ మేనేజర్ టి శ్రీనివాస్ డిజిఎం గులాటి, మేనేజర్ రాజశేఖర్ ఉప్పల, ఫీల్డ్ ఆఫీసర్ రామచంద్ర నాయక్ పాల్గొన్నారు

బ్యాంకు శాఖను ప్రారంభిస్తున్న ఎస్ఐబిఐ చైర్మన్ చల్లా శ్రీనివాసులు, పీఠాధిపతులు

లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా పోరాడుదాం

- సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నరసింగరావు

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

కార్మికులను కట్టు బానిసలను చేసే లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా పోరాడాలని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్. నరసింగరావు కార్మికులకు పిలుపునిచ్చారు. సిఐటియు నాయకత్వ ప్రాంతీయ వర్క్ షాప్‌లో భాగంగా ఆదివారం రెండో రోజు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి అంజిబాబు అధ్యక్షతన జరిగిన వర్క్‌షాప్‌లో ఆయన మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి నాయకత్వంలోని ప్రభుత్వం కార్మికులకు నష్టదాయకమైన కార్మిక చట్టాలను తీసుకురావడం దుర్మార్గమన్నారు. 29 రకాల కార్మిక చట్టాలను మార్పు చేస్తూ నాలుగు లేబర్ కోడ్లను తీసుకురావడం అన్యాయమని తెలిపారు. కార్మికుడు యూనియన్ పెట్టుకునే హక్కును కోల్పోతాడన్నారు. కార్మికులకు ఉన్న చివరి అస్త్రం సమ్మె చేసే హక్కు ఈ లేబర్ కోడ్ల వల్ల హరించుకుపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఫిక్స్ టర్మ్ ఎంప్లాయి పేరుతో కార్మిక హక్కులను హరించి వేస్తుందన్నారు. సామాజిక భద్రత కోడుతో పీఎఫ్, ఇఎస్ఐ లాంటి సౌకర్యాలకు కార్మికుడు దూరమయ్యే పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు. లేబర్ కోడ్స్‌కు వ్యతిరేకంగా మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు అఖిలభారత కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపును జయప్రదం చేయాలని ఆయన కోరారు. సిఐటియు రాష్ట్ర నాయకులు ఓబులు మాట్లాడుతూ రాబోవు కాలంలో సిఐటియు నాయకత్వంలో నిర్వహించే కర్తవ్యాలను వివరించారు. కార్యక్రమంలో అనంతపురం జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి నాగేంద్ర, కడప జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి మనోహర్, నంద్యాల జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి నాగరాజు, సత్యసాయి జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి వెంకటేష్, సిఐటియు నగర నాయకులు సాయిబాబా, నరసింహులు, విజయ్, మహమ్మద్ రఫీ, యేసు, ప్రభాకర్, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు

మాట్లాడుతున్న సిహెచ్ నర్సింగరావు, వేదికపై ఎండి. అంజిబాబు

ఘనంగా మట్టల ఆదివారం

ప్రజాశక్తి - ఆదోని

గుడ్ ఫ్రైడేకు ముందు మట్టల ఆదివారం జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని సిఆర్ చర్చ్ పాస్టర్ తెలిపారు. రాయనగల్‌లోని వీధుల్లో సిఆర్ చర్చ ఆధ్వర్యంలో ఈత మట్టలు చేత బూని మట్టల ర్యాలీ నిర్వహించారు. పాస్టర్ కె. తిమోతి మాట్లాడుతూ.. తన వలె పొరుగు వారిని ప్రేమించాలని ఏసుక్రీస్తు ఎన్నో బోధనలు చేశారన్నారు ఆయన జీవితం ఆదర్శనీయమని పేర్కొన్నారు. వచ్చే శుక్రవారం గుడ్ ఫ్రైడే ఉంటుందని, ఈస్టర్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తామని తెలిపారు. మహిళలు, పిల్లలు మట్టలు చేత పట్టుకొని హోసన్న జయము అని నినాదాలు చేస్తూ వీధుల గుండా తిరిగారు.

కర్నూలు జిల్లా పరిషత్ : కర్నూలు నగరంలో క్రైస్తవులు మట్టలాదివారంను ఘనంగా జరుపుకున్నారు. నగరంలోని ప్రధాన చర్చి కోల్స్ సెంటీరియల్ తెలుగు బాప్టిస్ట్‌లో చిన్నారులు మట్టలను ప్రదర్శిస్తూ ర్యాలీ చేశారు. సీసీ చర్చ్, సండే స్కూల్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు హోసన్న, హోసన్న అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో సుధీర్ జార్జ్, సామ్ సన్ పాల్, ఆర్. ప్రమోద్, పాస్టర్ జీ. రవి కుమార్, మధుకర్, మనోహర్, శ్వేతా, ఆర్. సంపత్ పాల్గొన్నారు. అలాగే స్థానిక యెహోవా షమ్మా చర్చిలో సండే స్కూల్ పిల్లలు ఈత మట్టలు పట్టుకొని ర్యాలీ చేశారు. సి క్యాంప్ కూడలిలోని ప్రార్థనా మందిరం చర్చిలో, స్టాంటన్ మెమోరియల్ చర్చిలో, సీఎస్ఐ చర్చితో పాటు నగరంలోని అన్ని చర్చిలలో చిన్నారులు ఈత మట్టలు చేత పట్టుకొని హోసన్నా నినాదాలు చేస్తూ చేసిన ర్యాలీ నగర వాసులను ఆకట్టుకుంది.

మట్టల ఆదివారం ప్రదర్శనలో యువకులు, చిన్నారులు

కర్నూలులో మట్టల ప్రదర్శన

రాఘవేంద్రుని సన్నిధిలో భక్తుల కోలాహలం

ప్రజాశక్తి-మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమెన మంత్రాలయంలో కొలువైన రాఘవేంద్రస్వామిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులతో శ్రీ మఠంలో కోలాహలం నెలకొంది. ఆదివారం రాఘవేంద్రస్వామి దర్శనార్థమై దేశంలో ఉన్న వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు గ్రామ దేవత మంచాలమ్మను రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకొనేందుకు బారులు తీరారు. స్వామి వారికి ప్రత్యేక సేవలు చేయించిన భక్తుల సమక్షంలో రాఘవేంద్రుని బృందావన ప్రతిమకు విశేష పూజలు నిర్వహించి మంగళ హారతులు ఇచ్చిన అనంతరం బృందావన ప్రతిమను స్వర్ణ పల్లకిలో ఉంచి మేళ తాళాలు మంగళ వాయిద్యాల నడుమ శ్రీ మఠం ప్రాకారంలో ఘనంగా పల్లకోత్సవం నిర్వహించారు. పీఠాధిపతులు శ్రీ సుభుదేంద్ర తీర్థులు భక్తులకు ఫల మంత్రాక్షతలు అందజేసి ఆశీర్వదించారు.

శ్రీ మఠంలో జిల్లా ఎస్పీ దంపతులు

ప్రజాశక్తి- మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమెన మంత్రాలయంలో కొలువైన రాఘవేంద్రస్వామిని జిల్లా ఎస్పి విక్రాంత్ పాటిల్, ఎపిఎస్‌పి సెకండ్ బెటాలియన్ కమాండెంట్ దీపికా పాటిల్ ఆదివారం దర్శించుకున్నారు. దర్శనార్థం ఆలయం చేరుకున్న వారు గ్రామ దేవత మంచాలమ్మను రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకొని మంగళ హారతులు స్వీకరించారు.

శ్రీ మఠంలో ఏపి టూరిజం డైరెక్టర్ గంటా స్వరూప దేవి

ప్రజాశక్తి -మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమెన మంత్రాలయంలో కొలువైన రాఘవేంద్రస్వామిని ఏపి టూరిజం డైరెక్టర్ జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా స్వరూప దేవి దర్శించుకొన్నారు. ఆదివారం స్థానిక శ్రీ మఠం చేరుకున్న ఆమె గ్రామ దేవత మంచాలమ్మను రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకొని మంగళవారం హారతులు స్వీకరించారు. అనంతరం పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థులు ఆమెకు ఫల మంత్రాక్షతలు అందజేసి ఆశీర్వదించారు. ఆమె వెంట కుమారుడు గంటా సాయి జనసేన పార్టీ నాయకులు చల్లా వరుణ్ మున్నా రమేష్, పులికొండ గురుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



రాఘవేంద్ర స్వామి సన్నిదిలో టూరిజం డైరెక్టర్

ప్రజాశక్తి
ప్రతి అక్షరం-ప్రజల పక్షం

సోమవారం 14 ఏప్రిల్ 2025

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి ప్రత్యేక అనుబంధం

పేజీలు - 4

సామాజిక పురోగతికి
పూలే, అంబేద్కర్ కృషి



మహాత్మా జ్యోతిరావు పూలే, డాక్టర్ భీమ్‌రావు రాంజీ అంబేద్కర్ ఈ మహనీయుల జయంతి ఉత్సవాలు జరుపుకోవడమంటే వారు జీవితకాలం వ్యక్తిగత సమస్యలపై కాకుండా సామాజిక పురోగతికి కృషి చేశారు. అందుకే వారిని స్మరించుకుంటాం.

- ఎస్‌సి, ఎస్‌టి, ఒబిసిలను సంఘటిత పరిచేందుకు బామ్‌సెఫ్ ఆవిర్భావం

ప్రజాశక్తి - ప్రత్యేక ప్రతినిధి కర్నూలు

సమాజంలో కొంతమందికి మాత్రమే అన్ని అవకాశాలుండటం , అంటరాని తనం, సతీసహగమనం వంటి దురాచారాలకు బ్రాహ్మణీయ వ్యవస్థ అని గుర్తించారు. బిసి,ఎస్‌సి, మైనార్టీలు ఆదివాసులు, మహిళలను వెనుబడి ఉన్నారని, సామాజిక అసమానతలకు గురవుతున్నారని వారిని జాగృతం చేయడం కోసం జ్యోతిరావుపూలే వారికి ముందుగా చదువు నేర్పించాలకున్నారు. శూద్రుల కోసం 200 సంవత్సరాల క్రితం సమాజంలో ఉన్న అస్పృశ్యత, అంటరానితనం, వర్ణ వ్యవస్థలు, స్త్రీ విద్యకు అవకాశం లేని పరిస్థితుల్లో ఆయన సమాజంలో ఒక మార్పు తీసుకొచ్చారు. భారతదేశంలో సామాజిక మార్పునకు కృషి చేసిన జ్యోతిబా పూలేను సామాజిక సంస్కరణ విప్లవ పితామహుడిగా మనమందరం కొనియాడుతాం. విద్య, అవగాహన లేకపోవడం, స్త్రీలు బాగా వెనుకబడి ఉండటం గమనించి ఆయన వాటిపై ప్రత్యేకదృష్టి సారించారు. విద్య, అందులో స్త్రీ విద్య, బాల్య వివాహాల నిర్మూలన కోసం ఆయన సత్యశోధక్ సమాజాన్ని స్థాపించి సత్యాన్ని శోధించమని, సాంఘిక దురాచారాలకు దూరంగా ఉండమని ప్రజల్లోకి సందేశం తీసుకెళ్లారు. ఆయన సతీమణి సావిత్రిబాయి పూలేకు చదువు చెప్పించారు. దేశంలోనే బాలికలకు సంబంధించి అతిపెద్ద రెండో పాఠశాలను కూడా స్థాపించారు. ఆయన చూపిన మార్గం లోనే బాబాసాహెబ్ అంబేద్కర్ కూడా సమాజ మార్పునకు, కులనిర్మూలను జీవితాంతం పని చేశారు. వారిద్దరి ఆలోచనలు కలగలిసి చదువుకున్న వారిని ఆర్గనైజ్ చేసి సమాజాన్ని జాగృతం చేస్తారని 1973లో దీనబాన, కపాడే, కాన్షీరాం ఆలోచన చేశారు. వారి ఆలోచననుంచి కాన్షీరాం ఎస్‌సి, ఎస్‌టి, ఒపిసి ఉద్యోగులతో బామ్‌సెఫ్‌ను ఏర్పాటు చేశారు. ఆల్ ఇండియా బ్యాక్‌వర్డ్ అండ్ మైనారిటీ కమ్యూనిటీస్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (BAMCEF) దీనిని తెలుగులో అఖిల భారత వెనుకబడిన మైనారిటీ వర్గాల ఉద్యోగుల సమాఖ్య అని అంటారు. ఇది భారతదేశంలోని ఒక సామాజిక సంస్థ. షెడ్యూల్డ్ కులాలు(ఎస్‌సి) షెడ్యూల్డ్ తెగల(ఎస్‌సి), ఇతర వెనుకబడిన తరగతులు (ఒబిసి), ఈ వర్గాల నుండి మతం మారిన మైనారిటీలకు చెందిన ప్రభుత్వ ఉద్యోగులు ఇందులో ప్రధానంగా సభ్యులుగా ఉంటారు. కుల వివక్షను నిర్మూలించడం, సమానత్వాన్ని ప్రోత్సహించడం ద్వారా ఈ సంఘాల సాధికారత, సామాజిక న్యాయం కోసం పనిచేయడం ఈ సంస్థ ముఖ్య లక్ష్యం. వెనుకబడిన, మైనారిటీ వర్గాల ఉద్యోగుల హక్కుల కోసం పోరాడటం, వారిలో సామాజిక స్పృహను పెంపొందించడం, కుల వ్యవస్థ నిర్మూలనకు కృషి చేయడం, సమానత్వాన్ని సాధించడం. ప్రధానంగా ఎస్‌సి, ఎస్‌టి, ఒబిసి వారి నుండి మతం మారిన మైనారిటీ వర్గాల ప్రభుత్వ ఉద్యోగులు సభ్యులుగా ఉంటారు. బామ్‌సెఫ్ రాజకీయాలకు (మిగతా 3వ పేజీలో..)

పీడిత వర్గాల విముక్తి దాత అంబేద్కర్ (పేజీ 3లో)



రాజ్యాంగపై మత ఆధిపత్య శక్తుల దాడి

- బలహీన పడుతున్న ప్రజాస్వామ్య సంస్థలు
- హైకోర్టు సీనియర్ న్యాయవాది వై.జయరాజు ఆవేదన

రాజ్యాంగ సూత్రాలు బలహీన పడుతున్నాయని సీనియర్ న్యాయవాది జయరాజు ఆందోళన వ్యక్తం చేశారు. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, న్యాయం వంటి రాజ్యాంగ లక్ష్యాలపై మత ఆధిపత్య శక్తులు దాడి చేస్తున్నాయని, ప్రజాస్వామ్య సంస్థలు బలహీన పడుతున్నాయని ఆయన విమర్శించారు. భావ ప్రకటనా స్వేచ్ఛ, మత స్వేచ్ఛ అణచి వేయ బడుతున్నాయన్నారు. మత మెజారిటీ శక్తులకు ప్రభుత్వ మద్దతు లభిస్తోందని ఆయన అన్నారు. అంబేద్కర్ రాజ్యాంగ పీఠికలో పొందుపరిచిన స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం, లౌకికవాదం వంటి ఆదర్శాలను గుర్తు చేశారు. పీఠిక రాజ్యాంగానికి ఆత్మ వంటిదని సుప్రీంకోర్టు తీర్పులను ఉటంకించారు. అయితే, గత 11 ఏళ్లగా ఈ సూత్రాలు ఉల్లంఘించ బడుతున్నా యని, మోడీ ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తోందని విమర్శించారు.

ప్రభుత్వం భావ ప్రకటనా స్వేచ్ఛను అణచి వేస్తోందని, కేంద్ర సంస్థలను దుర్వినియోగ పరుస్తోందని, పౌరసత్వ సవరణ చట్టం(సిఎఎ) (మిగతా 3వ పేజీలో..)

పగలు ఎండ.. రాత్రి దోమలు..!

• అవస్థల్లో ప్రజలు • పట్టని పాలకులు



పెరిగిన ఉష్ణోగ్రతలు

పేరుకు పోయిన చెత్తా చెదారం

ప్రజాశక్తి - పత్తికొండ

గత నెల రోజులు నుండి ఎండ తీవ్రతతో ప్రజలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. రాత్రి వేళల్లో ప్రజలు దోమలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పత్తికొండ మండల పరిధిలోని 17 గ్రామ పంచాయతీలలో సుమారు ఒక లక్ష 80 వేల మంది జనాభా ఉంటుంది. ప్రజలు పగలంతా ఉద్యోగాలు, వ్యవసాయం, వివిధ రకాల వృత్తులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వేసవి కాలంలో ఎండ తీవ్రత దృష్ట్యా ఆర్‌టిసి బస్టాండు, అంబేద్కర్ సర్కిల్ , చక్రాలరోడ్డు, గుత్తిసర్కిల్ రద్దీ ప్రాంతాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేస్తూ చలువ పందిర్లు ఏర్పాటు చేయాలి. ప్రజల అవసరాలు చూడాల్సిన అధికారులు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేసుకున్నారు. పత్తికొండ మండల పరిధిలో చిన్నహుల్తి,పెద్దహుల్తి, హోసూరు, పుచ్చకాయల మాడ, చక్రాల, చందోలి, దూదేకొండ, ఆర్ మండగిరి, పెండ్లి మాన్ తండా, జూటూరు, గ్రామీణ ప్రాంతాలలో బాలింతలు, చిన్నపిల్లలు, వృద్ధులు, ప్రజలు దోమలు బాబోయ్ దోమలు అంటూ రాత్రి వేళల్లో కంటికి కునుకు లేకుండా చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డ్రైనేజ్ కాలువలలో మురుగు నీరు నిలువ చేరి దోమలు వృద్ధి చెంది అనారోగ్యానికి గురవుతున్నారు. పట్టణ ,గ్రామీణ ప్రజలు తీవ్ర వ్యక్తం చేస్తున్నారు. పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్యమే మహాభాగ్యం అంటూ ప్రగల్బాలు పలుకుతున్న అధికారులు ఆచరణలో మాత్రం విఫలం చెందుతున్నారని పలువురు మేధావులు మండిపడుతున్నారు. ఏప్రిల్, మే, జూన్ నెలల్లో ఎండ తీవ్రతతో 39 నుంచి 42 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవుతుంది. వడగాల్పులతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. పత్తికొండ ప్రభుత్వ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో రోజురోజుకు వడదెబ్బ, జ్వరం, కేసులు నమోదవుతున్నాయని వైద్యులు చెబుతున్నారు. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం ప్రజలపై ప్రత్యేకదృష్టి పెట్టి ప్రజలు ప్రాణాలు కాపాడాలని పట్టణ, గ్రామీణ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

మూడు మాసాలు అప్రమత్తంగా ఉండాలి

ఏప్రిల్ మే జూన్ మాసాలలో ఎండ తీవ్రతతో వడగాల్పుల నుండి ప్రజలు జాగ్రత్తగా ఉండాలి. వేసవికాలంలో ప్రజలు ఆహార నియమాలపై ప్రత్యేక దృష్టి పెట్టి పాటించాలి. మలేరియా డెంగ్యూ కేసులు నమోదు కాలేదు. జ్వరము, నీరసం, విరోచనాలు కేసులు నమోదు అవుతున్నాయి. వడదెబ్బ తగిలిన వ్యక్తికి ప్రథమ చికిత్స అందించి వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురావాలి.

అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్ట్.. డాక్టర్ ఆది నాగేష్, జనరల్‌మెడిషిన్

దోమలతో అనారోగ్యం...

రాత్రి వేళల్లో దోమలతో నరకం అనుభవిస్తున్నాం. కంటికి నిద్ర లేకుండా చేస్తున్నాయి. 20వ వార్డు ఆనుకుని ప్రధాన డ్రైనేజీ కాలువ ఉండడంతో దోమలు వృద్ధి చెందుతున్నాయి. రోగాల భారిన పడుతున్నాము. ప్రయివేటు ఆస్పత్రుల్లో మెరుగైన వైద్యం చేయించుకోలేక ఇబ్బందులు పడుతున్నాము. రెక్కాడితే గాని డొక్కాడని నిరు పేదలం. ప్రభుత్వం తగు చర్యలు తీసుకొని దోమల నుండి మమ్మల్ని కాపాడాలి.

బాధితుడు, మంగలి కష్ణమూర్తి , 20వ వార్డు పత్తికొండ.

దోమల నివారణ మందు స్ప్రే చేయిస్తాం..

ప్రతి వార్డులోనూ దోమలు నివారణమందు స్ప్రే చేయిస్తాం. ప్రజల ఆరోగ్యాలపై ప్రత్యేక దృష్టి పెడతాం. వార్డులలో ఏవైనా సమస్యలు ఉంటే మాదృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తాం. ప్రజలు వ్యక్తి గత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలి. దోమల బెడదల తగ్గుతుంది. రోగాలు ధరి చేరవు.

పత్తికొండ పంచాయతీ ఎఒ నరసింహులు.

అంబేద్కర్ ఆలోచన విధానం ఒక రెవిలేషన్ మూమెంట్

• డాక్టర్ డి క్రాంతి చైతన్య, ప్రముఖ కార్డియాలజిస్టు, ఇండస్ హాస్పిటల్ నంద్యాల

ప్రజాశక్తి, నంద్యాల కలెక్టరేట్

మానవ హక్కుల కోసం సామాజిక సమానత్వము కోసం, సామాజిక అణిచివేత నిరంకుశత్వానికి వ్యతిరేకంగా డా బి ఆర్ అంబేద్కర్ పోరాడారు. దేశంలో నేటికీ ఇంకా వివక్ష కొనసాగుతుంది.

రాజ్యాంగ విలువను దెబ్బతిస్తున్నారు. దేశంలో కొత్తరూపంలో బానిసత్వానికి బాటలు పడుతున్నాయి.. కుల నిర్మూలన కానిదే సమాజం అభివద్ధి కాదనేది అంబేద్కర్ ఇజం తెలుపుతుందని ఇండస్ గుండె ఆసుపత్రి ప్రముఖ వైద్యులు, కార్డియాలాజిస్ట్ డా. డి. క్రాంతి చైతన్య అభిప్రాయం వ్యక్తం చేశారు. డా. బి ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన ప్రజాశక్తి తో అంబేద్కర్ గురించి పలు విషయాలను పంచుకున్నారు..

2500సంవత్సరం నుండే దేశంలో దళిత, బలహీన వర్గాలు బానిసత్వాన్ని అనుభవిస్తున్నారు. దేశంలో రిజరేషన్లు కొత్తకాదు.. 20 వేల సంవత్సరం నుండే ఉన్నాయి.. అయితే రిజర్వేషన్ లను ఒక వర్గం వారే అనుభవిస్తున్నారు.. విద్యలోనూ, వ్యాపారంలోనూ, రాజ్య పాలనలోనూ 100 శాతం రిజర్వేషన్లను అగ్రకుల కుల నికి చెందిన అనుభవిస్తు 90 శాతం ప్రజలను బానిసలుగా చేశారు. నేటికీ 90 శాతం ప్రజలు అణగారిన వర్గాలుగాను, బానిసలుగాను ఉంటూన్నారు. బానిసత్వానికి వ్యతిరేకంగా అనేక పోరాటాలు నడిచాయి. అప్పట్లోనే బుద్ధుడు, అశోకుడు, మహాత్మ జ్యోతిరావు పూలే, కబీర్ వంటి ఎందరో సంఘ సంస్కర్తల ఆధ్వర్యంలో ఉద్యమాలు నడిచాయి.అయినప్పటికీ దేశంలో కులవివక్ష, అంటరాని తనం, బానిసత్వం వంటివి కొనసాగుతన్నాయి. బానిస సంఖ్యలను కులవ్యక్షతను బానిసత్వాన్ని సమూలంగా పూర్తి గా భద్దలు కొట్టాడానికి అంబేద్కర్ విశేష కషి చేశారు.. ప్రముఖ వ్యక్తిగా నిలిచారు.ఈ ప్రక్రియ లో సమానత్వానికి మరో పేరే అంబేద్కర్. ప్రజాస్వామ్యాన్ని మనకు అందించడం కోసం రాజ్యాంగ నిర్మాత గాను,, మొదట లా మినిస్టర్ గా చేసిన పనులు చాలా ఉన్నాయి.. వివిధ పరిశ్రమల్లో పనిచేసే వర్కర్ల కోసం ఎనిమిది గంటల పని దినాల కోసం, కనీస వేతనం,ఈఎస్ఐ,పెన్షన్, పిఎఫ్ స్కీం, నేడు యూనియన్ల గుర్తింపు అలాగే మహిళల కోసం సమాన పనికి సమాన వేతనం, ప్రసూతి సెలవులు వంటివి సాధించడానికి చేసిన కషి అమోఘం.. హిందూ కోడ్ బిల్లు, కించపరిచే మనస్మోర్తిని సైతం డా. బి ఆర్ అంబేద్కర్ తగలబెట్టారు. అలాంటి అంబేద్కర్ను దళిత నాయకుడిగా చూడటం అనేది మన అజ్ఞానానికి నిదర్శనం. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఒక వర్గానికి చెందిన వ్యక్తిగా కాకుండా అన్ని వర్గాలకు చెందిన వ్యక్తిగా చూడాల్సిన అవసరం ఉంది. దేశంలో ఎంతోమంది విజ్ఞానవంతులు మహా మేధావులు ఉన్నప్పటికీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని వరల్డ్ నాలెడ్జిగా ప్రకటించారంటే ఆయన మేధోసంపతిని మనం అర్థం చేసుకోవాలి. భారతదేశంలో రిజర్వ్ బ్యాంకు ఇండియా, ఫైనాన్స్ కమిషన్ రావడానికి అంబేద్కర్ కషి ఎంతో ఉంది. అలాంటి వ్యక్తి భారతదేశంలో ఉన్న కుల మత కుంపటలను తట్టుకోలేక హిందూయిజాన్ని వదిలి బౌద్ధమతం వైపు మారడానికి ఎలా ముఖ్య కారణం రొచ్చులో ఉండి రోచ్చును కడగడం కష్టమని భావించి.. బౌద్ధ మతం వైపు వెళ్ళాడు. ప్రస్తుతం దేశంలో యువత ప్రజల ముందు ఉన్న పెద్ద సమస్య కుల సమస్య.. ఈ సమస్యను రూపుమాపడం ద్వారా అంబేద్కర్ ఆశయాన్ని, భారతదేశంలో ప్రద్వలించగలం. భారత సమాజము సైంటిఫిక్ గా ముందుకు ముందుకు పోకపోవడానికి కుల వ్యవస్థ కీలకంగా మారింది దీన్ని రూపుమాపడానికి అంబేద్కర్ చేసిన కషిని ముందుకు తీసుకు పోయినప్పుడే మనం ఆయనకు

నిజమైన నివాళిని అర్పించిన వారమవుతాం...అంబేద్కర్ ఆలోచన విధానం దేశంలో అవసరం.. ప్రస్తుత పరిస్థితుల్లో పాలకులు రాజ్యాంగ వ్యవస్థలను బలహీనం చేస్తూ, దేశంలో బ్రాహ్మణ అధిపత్యాన్ని కొనసాగించడానికి, కార్పొరేట్ శక్తులను దేశంలో పెంచి పోషించడానికి తద్వారా తన అధికారాన్ని పదిలం చేసుకోవడానికి ప్రస్తుత పాలకులు ప్రయత్నం చేస్తున్నారు. ఈ ప్రయత్నాలను తిప్పి కొట్టాలంటే అంబేద్కర్ చూపిన బాటను ఎంచుకోవాలి.

సామాజిక పురోగతికి పూలే, అంబేద్కర్ కృషి

(మొదటి పేజీ తరువాయి..) దూరంగా ఉంటూ, ఉద్యోగులను సంఘటితం చేయడం, వారికి శిక్షణ ఇవ్వడం, సామాజిక సమస్యలపై అవగాహన కల్పించడం , పోరాటాలకు సిద్ధం చేయడం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తుంది. బామ్‌సెఫ్ వెనుకబడిన , మైనారిటీ వర్గాల ఉద్యోగుల కోసం ఒక ముఖ్యమైన వేదికగా పనిచేస్తుంది. వారి హక్కుల పరిరక్షణకు కషి చేస్తుంది.

బామ్‌సెఫ్‌లో పని చేసే వారు సమాజాన్ని చైతన్య పరిచేందుకు పని చేస్తారు. ఇది రాజకీయ పరమైన సంస్థ కాదు. బామ్‌సెఫ్ ఆల్ఇండియా అధ్యక్షులు వామన్‌మేశ్రమ్ 84కు పైగా అనుబంధ సంఘాలను ఏర్పాటు చేశారు. భారత్‌ముక్తిమోర్చా, రాష్ట్రీయమోర్చా, విద్యార్థి మోర్చా లాంటి వారిని ఏర్పాటు చేశారు. మహాపురుషులు లక్ష్యమైన సమానత్వం, సౌభ్రాతృత్వం, కులనిర్మూలన కోసం , బిసి, ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీలు, మూలనివాసుల చైతన్య పరచడం, వారి పక్షాన పోరాటాలకు ఈ అనుబంధ సంఘాలు పని చేస్తాయి. సమాజ మార్పునకు బ్రాహ్మణీయ వ్యవస్థనుంచి విముక్తి కలిగించడానికి అవగాహన , అసమానతలు ఎదుర్కొనే ప్రజలను చైతన్య పరచడానికి జాతీయస్థాయి, రాష్ట్ర స్థాయి మహాసభలు బామ్‌సెఫ్ నిర్వహిస్తుంది. సింధూ నగరికత కాలంనుంచి ఈనాటి వరకు వచ్చిన మార్పులను పరిస్థితులను అధ్యయనం చేసి సంఘటిత శక్తిని తయారు చేస్తున్నారు. జ్యోతిరావు పూలే సత్యశోధన్ సమాజ్, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ బ్యాక్‌వర్డ్, షెడ్యూలు కులాల ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఏర్పాటు చేసి సమాజంలో అణచివేతకు గురవుతున్న వారి అభ్యున్నతికి, చైతన్య పరచడానికి చేసిన కృషిని ప్రస్తుతం బామ్‌సెఫ్ భవిష్యత్తు తరాలకు తెలియజేయాలని పట్టుదలతో ఉంది.

అందులో భాగంగా మొదటి పోరాటం భారత్ ముక్తిమోర్చా ఆధ్వర్యంలో ఇవిఎంలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుంది. ఓట్ హమారా...రాజ్‌తుమారా అనే ప్రచారంతో పాలకులను కదలిస్తున్నారు. ఇలాంటి తరుణంలో ఉత్తర ప్రదేశ్‌లో ప్రజల ఓటింగురు శూన్యం చేయాలని ఇవిఎంలను తయారు చేశారు. ఇవిఎలను అత్యధిక రాజకీయ రాజకీయ పార్టీలు వ్యతిరేకించినా ఎందుకు నిలిపేయడం లేదు. అదే విధంగా ఇవిఎంల ద్వారా ఓటు దుర్వినియోగం అవుతున్నప్పుడు ఎందుకు ప్రతిపక్ష పార్టీలన్నీ పోరాడటం లేదు. అందరూ కలిసి ఈ దేశ ప్రజలను మోసం చేస్తున్నారని బామ్‌సెఫ్ మాత్రమే నమ్మి భారత్‌ముక్తిపోర్చా ఆధ్వర్యంలో పోరాటం చేస్తుంది. రెండోది రిజర్వేషన్ పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెట్టి కావాలనే విభేదాలు సృష్టిస్తున్నాయి. ఇంటా ప్రయివేటైజేషన్ ద్వారా రిజర్వేషను లేకుండా చేస్తున్నారు. ఉద్యోగాలలో ఎస్‌సి, ఎస్‌టి, ఒబిసిల భాగస్వామ్యం లేకుండా చేస్తున్నారు. బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయరు. రాజ్యాంగం ప్రకారం 100 శాతం రిజర్వేషన్‌ను అమలు చేయడం లేదు. కులగణన చేయరు. జనాభాప్రాతిపదికన అన్ని సౌకర్యాలు , రిజర్వేషన్లు పొందితే మరోసారి అవసరం లేదు. రాజ్యాధికారం కోసం , రాజకీయ రిప్రజెంటేషన్‌కోసం అవకాశంగా బ్రాహ్మణీయ సమాజం రిజర్వేషన్లపేరుతో ప్రజల మధ్య ద్వేషం సృష్టిస్తుంది. కులాలవారీగా, మతాల వారీగా ప్రజలను అసలైన సమస్యలనుంచి పక్కదారి పట్టిస్తున్నారు. ఊర్లో ఉన్న స్కూళ్లను తీసేస్తూ ఎస్‌సి, ఎస్‌టి, ఒబిసి పేదలను చదువుకు దూరం చేసేందుకు కుట్రలు చేస్తున్నారు. ఉన్నత విద్యలో పరిశోధనకు ఉన్న అవకాశాలను తగ్గించి చదువుకు దూరం చేస్తున్నారు. సమాజాన్ని సర్వనాశం చేస్తున్నారు. బామ్‌సెఫ్ భారత్‌ముక్తి మోర్చా తరుపున ప్రజలను సంఘటిత శక్తిగా గాచేసి రాజ్యాధికారం వైపు తీసుకుపోతున్నది.

డాక్టర్ కంచర్ల హరిప్రసాద్
- ఇండియన్ మెడికల్ ప్రొఫెషనల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు

కె.చిన్న సుబ్బారాయుడు
- స్టేట్ కోఆర్డినేటర్, జాతీయ ఆదివాసీ ఎక్తా పరిషద్.

రాజ్యాంగపై మత ఆధిపత్య శక్తుల దాడి

(మొదటి పేజీ తరువాయి..) మతమార్పిడి నిరోధక చట్టాలు వంటి వివాదా స్పద చట్టాలను తీసుకొచ్చిందని విమర్శించారు. మైనారిటీలు లక్ష్యంగా దాడులు జరుగుతున్నా యని, బుల్డోజర్లతో వారి ఆస్తులు ధ్వంసం చేస్తున్నారని తోలిపారు. ఎన్నికల సంఘం, న్యాయవ్యవస్థ వంటి సంస్థలు ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరిస్తున్నా యని, గవర్నర్ వ్యవస్థ దుర్వినియోగానికి గురవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.

గతంలో ఎన్నడూ లేని విధంగా సంస్థలు , ఏజెన్సీల దుర్వినియోగం, రాజ్యాంగ నీతిని ఉల్లం ఘించడం ఆందోళనకరంగా పెరుగు తోంది. భారత ఎన్నికల కమిషన్ తన అధికారాన్ని , బాధ్యతను వదులుకుని, ప్రభుత్వ ఆదేశాలను స్పష్టంగా అనుసరిస్తూ, ఇవిఎంలతో సహా సహా ఎన్నికల ప్రక్రియను పాలక పార్టీకి అనుకూలంగా మార్చడం గమనార్హం. ప్రతిపక్ష నాయకులు , అసమ్మతివాదులను లక్ష్యంగా చేసుకుని ఎన్‌ఫోర్సుమెంట్ డైరెక్టరేట్ (ఇడి), సిబిఐ,ఐటి వంటి కేంద్ర సంస్థల దుర్వినియోగం వారిని మౌనంగా ఉంచడానికి లేదా బిజెపిలో చేరడానికి వారిని లక్ష్యంగా చేసుకోవడం సాధారణ లక్షణంగా మారింది. 2024లో సుప్రీంకోర్టు కొట్టివేసిన ఎలక్టోరల్ బ్యాలెట్ స్కామ్ అధికార దుర్వినియోగానికి మరొక ఉదాహరణ. మెజారిటీ కారణంగా ప్రభుత్వం దుర్వినియోగం చేయడంలో పార్లమెంటు కూడా మినహాయింపు కాదు. లోక్‌సభ స్పీకర్ , రాజ్యసభ వైస్-చైర్మన్ వారి స్వతంత్ర అధికారాన్ని వదులుకోవడం , ఆశించిన తటస్థత చూపకపోవడం వల్ల ప్రతిపక్షాల గొంతులను అణచివేసింది. గవర్నర్ సంస్థ అత్యంత దుర్వినియోగానికి గురవుతున్నట్లు బిజెపియేతర పాలిత రాష్ట్రాల్లో గవర్నర్లు బహిరంగంగా రాజ్యాంగాన్ని ఉల్లంఘించడం ద్వారా రుజువు అవుతుంది. రాష్ట్ర అసెంబ్లీలు ఆమోదించిన చట్టాలను తిరస్కరించడం లేదా వాటిని అమలు చేయాలనే రాష్ట్ర ప్రజల సంకల్పాన్ని దెబ్బతీయడం ద్వారా ఈ చట్టాలను అమలును నిలుపుదల చేశారు. ఈనెల 8న తమిళనాడు గవర్నర్ ఆర్ఎస్.రవిపై తీవ్ర విమర్శ చేయడం ద్వారా సుప్రీంకోర్టు. గవర్నర్ పాత్రపై ఒక మైలురాయి తీర్పును వెలువరించడం హృదయపూర్వకంగా హర్షించదగినదిగా ఉంది. రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించిన 10 బిల్లులకు ఆయన అనుమతి నిరాకరించారు. రాజ్యాంగ విలువల ద్వారా ఆయన మార్గనిర్దేశం చేయాలని , గవర్నర్ తన పాత్ర యొక్క పరిమితులను తెలుసుకోవాలని , ప్రజల అభిప్రాయాన్ని గౌరవించాలని ఆయనకు గుర్తుచేస్తూ గౌరవనీయ న్యాయమూర్తి పరిద్వాలా బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పిన మాటలను దానిని గుర్తు చేశాడు. "రాజ్యాంగం ఎంత మంచిదైనా, దానిని అమలు చేస్తున్న వారు మంచివారు కాకపోతే, అది చెడ్డదని నిరూపించబడుతుంది".అందువల్ల కీలకమైన రాజ్యాంగ విలువలను ఉల్లంఘించడం వల్ల ప్రవేశిక సూత్రాలపై ప్రతికూల ప్రభావం పడుతుంది. ఇది ప్రజాస్వామ్య న్యాయబద్ధత యొక్క ప్రాథమిక భావనను దెబ్బతీస్తుంది.

అంబేద్కర్ జీవించి ఉంటే ఈ పరిస్థితులను ఖండించేవారని, ప్రజాస్వామ్య పరిరక్షణకు పోరాడేవారని జయరాజు అభిప్రాయపడ్డారు. దేశద్రోహ చట్టం, సిఎఎ వంటి చట్టాలను రద్దు చేయాలని, సంస్థల స్వయంప్రతిపత్తిని కాపాడాలని, మతతత్వ శక్తులను ఎదుర్కోవాలని ఆయన సూచించారు. రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడాలని, ప్రజాస్వామ్యాన్ని నిరంకుశత్వం నుండి రక్షించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. రాజ్యాంగాన్ని రక్షించకపోతే ప్రజాస్వామ్యం నియంతృత్వంగా మారుతుందని అంబేద్కర్ హెచ్చరించారని గుర్తు చేశారు. స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం కోసం పోరాడాలని భవిష్యత్ తరాలకు పిలుపునిచ్చారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా రాజ్యాంగ పరిరక్షణకు ప్రతిజ్ఞ చేయాలని ఆయన కోరారు.

పీడిత వర్గాల విముక్తి దాత అంబేద్కర్

- రాజ్యాంగ రూపకల్పనలో కీలక పాత్ర
- నేడు అంబేద్కర్ జయంతి

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

డాక్టర్ బిఆర్ అంబేద్కర్..పీడిత వర్గాల విముక్తి దాత. రాజ్యాంగ రూపకల్పనలో ఆయన కీలకపాత్ర వహించారు. సోమవారం అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహించడానికి ఊరూ వాడా సిద్ధమవుతున్నాయి. అంబేద్కర్ జయంతి ఈ సందర్భంగా అంబేద్కర్ జీవితంపై ప్రత్యేక కథనం..

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మోవ్‌లో 1891 ఏప్రిల్ 14న సుబేదార్ రామ్‌జీ మలోజీ సక్పాల్, భీమాబాయి దంపతులకు చివరి సంతానం (14వ) సంతానంగా జన్మించారు. తండ్రి సుబేదార్ రామ్‌జీ మాలోజీ సక్పాల్, అతను బ్రిటిష్ సైన్యంలో పనిచేశారు. అతనికి ఆరేళ్ల వయసులో తల్లి చనిపోయింది. అనంతరం అతని అత్త ఆయనను పెంచింది. బిఆర్ అంబేద్కర్ సతారాలో పాఠశాల విద్యను పూర్తి చేశారు. బాబాసాహెబ్ ప్రాథమిక విద్యాభ్యాసం బొంబాయిలో పూర్తయింది. మెట్రిక్యులేషన్ తర్వాత చిన్న వయసులోనే 1906లో రమాబాయిని వివాహం చేసుకున్నారు. ఆ తర్వాత ఎల్ఫిన్‌స్టోన్ కాలేజీ నుంచి గ్రాడ్యుయేషన్ పూర్తి చేసారు. గ్రాడ్యుయేషన్ పూర్తయ్యాక బరోడా ఇన్‌స్టిట్యూట్‌లో చేరారు. తదుపరి చదువుల కోసం లండన్ వెళ్లారు. న్యాయశాస్త్రాన్ని అభ్యసించడానికి గ్రేస్ ఇన్‌లో చేరారు. లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ పొలిటికల్ సైన్స్‌లో డిగ్రీని పూర్తి చేశారు. జర్మనీలోని బాన్ యూనివర్సిటీలో కొంత కాలం చదువుకున్నారు. అనంతరం 1924లో ఇంగ్లండ్ నుంచి తిరిగి వచ్చిన తరువాత అణగారిన వర్గాల సంక్షేమం కోసం ఒక సంఘాన్ని ప్రారంభించారు. దీనికి సర్ చిమన్‌లాల్ సెతల్వాడ్ అధ్యక్షుడిగా, డాక్టర్ అంబేద్కర్ చైర్మన్‌గా ఉన్నారు. విద్యను వ్యాప్తి చేయడం, ఆర్థిక పరిస్థితులను మెరుగు పరచడం, అణగారిన వర్గాల వివక్షను దూరం చేయడం ఈ సంఘం ప్రధాన లక్ష్యాలుగా ఉండేవి. ఈ నేపథ్యంలోనే అణగారిన వర్గాల సమస్యలను పరిష్కరించడానికి బహిష్కృత్ భారత్ వార్తాపత్రిక 1927 ఏప్రిల్ 3న ప్రారంభించారు.

ఆ తర్వాత 1928లో బొంబాయిలోని ప్రభుత్వ న్యాయ కాలేజీలో ప్రొఫెసర్‌గా చేరి 1935న జూన్ 1వ తేదీన అదే కాలేజీకి ప్రిన్సిపాల్‌గా పనిచేసి 1938లో రాజీనామా చేసే వరకు అదే పదవిలో కొనసాగారు. 1936లో ఇండిపెండెంట్ లేబర్ రాజకీయ పార్టీని స్థాపించారు. 'ది యానిహిలేషన్ ఆఫ్ కాస్ట్' అనే పుస్తకంలో అంబేద్కర్ హిందూ మత పెద్దలను, కుల వ్యవస్థను తీవ్రంగా విమర్శించారు. వైస్రాయ్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌లో కార్మిక శాఖ మంత్రిగా కూడా ఆయన పనిచేశారు.స్వాతంత్ర్యం అనంతరం 1947లో దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ తొలి మంత్రివర్గంలో న్యాయ శాఖ మంత్రిగా నియమితులయ్యారు. స్వాతంత్ర్యం అనంతరం అంబేద్కర్ కాంగ్రెస్ నేతృత్వంలో మొదటి న్యాయ మంత్రిగా పనిచేశారు. రెండు వారాల తరువాత ఆయన భవిష్యత్ భారత గణతంత్ర రాజ్యానికి రాజ్యాంగ ముసాయిదా కమిటీ చైర్మన్‌గా నియమితులయ్యారు. ఆ క్రమంలో ఆయన రాజ్యాంగ సభ ముసాయిదా కమిటీకి చైర్మన్‌గా నియమితు లయ్యారు. డాక్టర్ అంబేద్కర్ ప్రధానంగా సమానత్వం, సామాజిక న్యాయం, అంటరానితనం వంటి దళితుల హక్కుల కోసం పోరాడారు.1951లో కశ్మీర్ సమస్య, భారత విదేశాంగ విధానం, హిందూ కోడ్ బిల్లుకు సంబంధించి ప్రధాని నెహ్రూ విధానంతో విభేదాలు వ్యక్తం చేస్తూ మంత్రి పదవికి రాజీనామా చేశారు. 1956 డిసెంబర్ 6న ఢిల్లీలో నిద్రలోనే మరణించారు.

జి.వీరయ్యకు అంబేద్కర్ జాతీయ ప్రతిభా పురస్కారం ప్రదానం

ప్రజాశక్తి - నంద్యాల

దక్షిణ భారతదేశ ప్రైవేట్ లెక్చరర్, టీచర్స్ (ఎస్‌పిఎల్‌టిఒ) అసోసియేషన్ వారు గుంటూరు నగరంలోని ఆంధ్ర క్రిస్టియన్ కళాశాల ప్రాంగణం కమ్యూనిటీ హాల్‌లో అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని నంద్యాల పట్టణం ఎన్జీవోస్ కాలనీలోనిశ్రీ గురు రాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్ తెలుగు పండిట్, కోఆర్డినేటర్ జి.వీరయ్యకు అంబేద్కర్ జాతీయ ప్రతిభ పురస్కారాన్ని ఆదివారం ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా కృష్ణా, గుంటూరు జిల్లా మాజీ శాసనమండలి సభ్యులు కెఎస్ లక్ష్మణరావు, చొక్కా డొక్క మాణిక్య వర ప్రసాద్ రావు, తాడికొండ ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్, అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ నాగయ్యలు హాజరై ప్రతిభా పురస్కారాన్ని అందజేశారు. పురస్కార గ్రహీత జి.వీరయ్యకు గురు రాఘవేంద్ర విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ పి.దస్తగిరి రెడ్డి, శ్రీ గురురాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్ డైరెక్టర్ షేక్షావలి రెడ్డి, ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

అవార్డు అందుకుంటున్న వీరయ్య

రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

- 'ప్రజాశక్తి'తో బంగి సుధీర్, అడ్వకేట్

ప్రజాశక్తి - కర్నూలు హాస్పిటల్

మనువాదుల నుండి రాజ్యాంగాన్ని కాపాడుకుందామని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా అడ్వకేట్ బంగి సుధీర్ 'ప్రజాశక్తి'తో పాఠకులకు శుభాకాంక్షలు చెబుతూ పేర్కొన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం మనువాదుల చేతిలో దాడికి గురవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగం చాలాసార్లు మార్పులకు గురైందన్నారు. బడుగు బలహీన వర్గాల రక్షణగా ఉన్న ఆర్టికల్స్‌ను ప్రభుత్వాలకు అనుకూలంగా మార్చుకుంటూ మనువాద వ్యవస్థను తిరిగి తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఎంతో కష్టపడి రచించిన

భారత రాజ్యాంగాన్ని మార్పులకు గురికాకుండా కాపాడుకోవాల్సిన భాద్యత ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలపై ఉందన్నారు.

ఏ ప్రభుత్వం వచ్చినా భారత రాజ్యాంగం మార్పులకు గురి కాకుండా, ఆర్టికల్స్ మార్పు చేయకుండా మేల్కొని పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. అంబేద్కర్ చూపిన మార్గంలో బడుగు బలహీన వర్గాలు రాజ్యాధికారం వైపు బడుగు వేయాలని ఆయన కోరారు.



సామాజిక సమానత్వం కోసం పోరాడిన అంబేద్కర్

- డాక్టర్ జి. పీటర్ ప్రవీణ్ హెరాల్డ్, గుండె మరియు ఊపిరితిత్తుల వ్యాధుల నిపుణులు

అంటరానితనాన్ని అసహ్యించుకుని, అస్పృశ్యత అనే రాక్షసత్వాన్ని చీల్చి సామాజిక సమానత్వాన్ని ప్రతిష్టించిన మహనీయుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్. ఆయన జీవితం ఒక ఉద్యమం–చదువు ద్వారా చైతన్యం, చైతన్యం ద్వారా సంఘర్షణ, సంఘర్షణ ద్వారా విముక్తి. వర్గ భేదాలకు వ్యతిరేకంగా, మానవ హక్కుల కోసం లౌకికత, న్యాయం, స్వేచ్ఛ అనే మూల్యాలతో రాజ్యాంగాన్ని రూపుదిద్దిన తత్త్వవేత్త. అంబేద్కర్ జయంతిని కేవలం పూలతో కాదు. ఆయన ఆశయాలను జీవితంలో ఆచరిస్తూ జరుపుకుందాం. ప్రతి ఒక్కరికీ సమాన గౌరవం, సమాన అవకాశం కలిగిన సమాజమే ఆయనకు నిజమైన నివాళి. అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు.



నేడు పలుకుదొడ్డిలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి - సి బెళగల్

మండలంలోని పలుకుదొడ్డిలో నేడు అంబేద్కర్ విగ్రహావిష్కరణ చేయనున్నట్లు అంబేద్కర్ గ్రామ కమిటీ, గ్రామ పెద్దలు ఆదివారం పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఈ ఆవిష్కరణకు ఆహ్వానితులేనని ఈ సందర్భంగా వారు మీడియాలో పేర్కొన్నారు. జయంతి సందర్భంగా నూతన విగ్రహావిష్కరణకు మండల స్థాయి అధికారుల సమక్షంలో జరగనుందని అనంతరం ఉచిత అన్నదాన కార్యక్రమం ఉంటుందని పాల్గొని జయప్రదం చేయాలన్నారు.

పిఆర్‌సి కమిషన్‌ను వెంటనే నియమించాలి

ప్రజాశకి- కర్నూలు కలెక్టరేట్ : పిఆర్‌సి కమిషన్‌ను వెంటనే నియమించాలని ఎస్‌టియు జిల్లా అధ్యక్షులు గోకారి డిమాండ్ చేశారు. ఆదివారం కర్నూల్ ఎస్‌టియు భవన్లో జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులకు సంబంధించిన ఆర్థిక బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పెండింగులో ఉన్న డిఏను కూడా ఇవ్వాలన్నారు. 30 శాతం మధ్యంతరభృతిని ప్రకటించాలన్నారు. శేఖర్, రామాంజనేయులు, సురేష్, పాల్గొన్నారు.